

## వీరలక్ష్మి అలంకారంలో లక్ష్మీ తాయారు అమ్మవారు

భక్తిపారవశ్యంలో భక్తజనం

శరన్నవరాత్రుల్లో వైభవంగా విశేష పూజలు

దసరా సెలవులతో భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ఆలయ ప్రాంగణం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 20, అక్టోబర్ 2026 16 పేజీలు






# శక్తి ఆరాధనకు.. ప్రాధాన్యత

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా

రావణాసురుడిని వధించిన శ్రీరాముడు

జమ్మి చెట్టుపై పాండవులు ఆయుధాలు తిరిగి తీసిన రోజు

దుర్గాదేవి మహిషాసురుడితో యుద్ధం చేసి వధించిన రోజు

షమీ పూజకు ఏర్పాట్లు సిద్ధం

నేడు దసరా పర్వదినం

2వ పేజీలో...

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. దసరాకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. బతుకమ్మ పండుగ తో పాటు దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో చేస్తారు. అదేవిధంగా దసరా పర్వదినాన్ని కూడా వైభవపేతంగా జరుపు కుంటారు. హిందు వుల ముఖ్యమైన పండుగ దసరా. ఆశ్వయుజ శుద్ధ పాడ్యము నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు జరుపుకున్న



అనంతరం విజయదశమి కలిపి దసరా అంటారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా. శరదృతువు ఆరంభంలో ఈ పండుగ వస్తుంది. ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవికి తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవికి ఆ తర్వాత మూడు రోజులు సరస్వతి దేవిని పూజిస్తారు. చరిత్ర ప్రకారము రాముడు రావణుని పై గెలిచిన సందర్భంగా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మిచెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు దసరాగా పేర్కొంటారు. ఈ సందర్భంలో రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయటము ఆనవాయితీ. జగన్మాత



16లో...

విజయదశమి నాటికి టన్నెల్ పూర్తి చేయాలి

టన్నెల్ పూర్తయితేనే గోదావరి జలాలకు దారి

డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి రూ 4 వేల కోట్లు

# పాపకొల్లు సీతారామ టన్నెల్‌పై.. మంత్రి తుమ్మల ఫోకస్

నిధులకు సీఎం ఆమోదం తెలిపారని మంత్రి వెల్లడి

పాపకొల్లు అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన, మంత్రి తుమ్మల

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పర్యటన

పాలేరు లింక్ కాలువ పనులు సమాంతరంగా పూర్తి చేయాలి

అన్ని నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు మంత్రి ఆదేశాలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలకమైన జూలూరుపాడు మండలం పాపకొల్లు అటవీ ప్రాంతంలో టన్నెల్ నిర్మాణ పనులపై రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే విజయదశమి నాటికి టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. టన్నెల్‌తోపాటు పాలేరు లింక్ కాలువ పనులను కూడా సమాంతరంగా చేపట్టి, రెండు పనులూ

# కోటి ఆశలతో... కోట మైసమ్మ వైపు..!

కోరిన కోర్కెలు తీర్చే బంగారం కోట మైసమ్మ

మహా జాతర వైపు భక్తుల అడుగులు

ప్రతి ఏటా పెరుగుతున్న భక్తుల తాకిడి

భక్తుల వసతులపై ప్రత్యేక ఏర్పాట్లు

జాతరకై పోలీసుల పటిష్ట బందోబస్తు

5లో...

ఇల్లందు అక్టోబర్ 19, ప్రభాతవార్త,:

కోటి ఆశలతో భక్తులు కోట మైసమ్మ అమ్మవారి దర్శనం కోసం తరలివస్తున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని కోట మైసమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా

# డిజే సౌండ్‌లతో గుండె ఆగి మహిళ మృతి

చెరువు మాధారంలో విషాదం

ఒకే గ్రామంలో 9 డిజేల ఏర్పాటు

హోరెత్తిన డిజె సౌండ్స్



3లో...

నేలకొండపల్లి, ప్రభాతవార్త:

# కల లేని సౌధంగా మారుతున్న మధిర ఏరియా ఆస్పత్రి

అత్యుత్సాహ ప్రచారాలతో వైద్య సేవల్లో స్తబ్దత




# శక్తి ఆరాధనకు ప్రాధాన్యత

## మొదటి పేజీ తరువాయి..

అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదవరోజు ప్రజలంతా సంతోషంగా దసరా పండుగను జరుపుకున్నారు. దుర్గాదేవి చేతిలో మహిషాసురుడు అతడైన సందర్భంగా దసరా పర్వదినాన్ని ప్రజలు జరుపుకుంటారు. దసరా ఉత్సవాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. దుర్గాష్టమి, మహర్నవమి, దసరా పర్వదినాన్ని జరుపుకుంటారు. మహానవమి రోజు వాహనాలు, యంత్రాలు, పనిముట్లకు ఆయుధ పూజ చేస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారు. శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. రావణాసురుడి చేతిలో అపహరణకు గురైన సీతాదేవిని రక్షించేందుకు శ్రీరాముడు రామనుడుతో యుద్ధం చేసి రావణాసురుని వధిస్తాడు. ఈ విజయానికి గుర్తుగా దసరా పర్వదినాన్ని జరుపుకుంటారు. మహాభారతంలో పాండవులు తమ అజ్ఞాతవాసం పూర్తి చేసుకుని జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాలను వెలికి తీసి పూజించిన రోజును కూడా విజయదశమి అని పేర్కొంటారు. ఈ నేపథ్యంలోనే దసరా పర్వదినం రోజున షమీ పూజ నిర్వహిస్తారు. జమ్మి చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేస్తారు. విజయాలు సాధించాలని వేడుకుంటారు. కొత్త వాహనాలను కొనుగోలు చేస్తారు. ఆయుధ పూజలు ఘనంగా నిర్వహిస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు షమీ పూజలు కూడా నిర్వహిస్తారు. ఈ మేరకు ఆలయాల నిర్వాహకులు ఏర్పాటు సిద్ధం చేశారు. షమీ పూజ సందర్భంగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు. కొత్త దుస్తులను ధరిస్తారు. ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. షమీ పూజల నేపథ్యంలో వివిధ ఆలయాల కమిటీల సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. నేడు కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులు, స్నేహితుల నడుమ దసరా పర్వదిన వేడుకలు ఆనందోత్సవాలతో ప్రజలు జరుపుకోనున్నారు.

# పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

### నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు

### పోలీస్ సిబ్బందికి అన్నదానం

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ, వాహన పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను సంప్రదాయబద్ధంగా అలంకరించి పూజలు చేశారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయుధాల పాత్ర కీలకమని, సిబ్బంది క్రమశిక్షణతో, అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ వాహనాలకు పూజలు నిర్వహించి, వాటిని ఎప్పటికప్పుడు సక్రమమైన స్థితిలో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు. వేడుకలను పురస్కరించుకుని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ స్వయంగా



పోలీస్ అధికారులు, సిబ్బందికి అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.10 కోట్లతో రేగళ్ల-కరకవాగు బీటీ రోడ్డు

### గిరిజన తండాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తాం

### నాణ్యతతో గడువులోగా పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** గ్రామీణ రహదారుల అనుసంధానం, పల్లెలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రేగళ్ల-కరకవాగు బీటీ రోడ్డు పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలను అనుసంధానించేలా సుమారు ఐదు కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ రహదారి నిర్మాణంతో రేగళ్ల, పెద్దతండా, ఉయ్యాలబాడవ, హరియతండా, గేట్‌తండా మీదుగా కరకవాగు వరకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాలను ప్రధాన రహదారులతో అనుసంధానించడం ద్వారా ప్రజల రాకపోకల ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో సుస్మిత, అధికారులు రఘురామయ్య, సర్పంచులు దీటి లక్ష్మీపతి, కంటెం శ్రీనివాస్, దారా శ్రీనివాస్, జర్పుల ఉపేందర్, తాటి లక్ష్మణ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ఆత్మీయ మిత్రుడు రోకటి రంగారావు ఇంటికి మంత్రి తుమ్మల

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ టన్నెల్ పనుల పరిశీలనకు వెళ్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన ఆత్మీయ మిత్రుడు రోకటి రంగారావు నివాసానికి సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా వెళ్లారు. మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో ఉన్న రంగారావు ఇంటికి మంత్రి రావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల రంగారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. “ఆరోగ్యం ఎలా ఉంది.. జాగ్రత్తగా ఉండు” అంటూ ఆప్యాయంగా పలకరించారు. కొంతసేపు ఆయనతో ముచ్చటించి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. మంత్రి తుమ్మల రాజకీయ రంగ ప్రవేశం నుంచి నేటి వరకు రోకటి రంగారావు ఆయనకు ఆత్మీయ మిత్రుడిగా, నమ్మకస్తుడిగా కలిసి ప్రయాణం సాగిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. రంగారావును, మంత్రి స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురిచేసింది. టన్నెల్ పనుల పరిశీలనకు వెళ్తున్న సమయంలోనూ తన ఆత్మీయ మిత్రుడి ఆరోగ్యాన్ని గుర్తు పెట్టుకుని ఇంటికి వెళ్లి పరామర్శించడం మంత్రి తుమ్మలలోని మానవీయ కోణాన్ని చాటిందని స్థానికులు పేర్కొన్నారు. మంత్రి వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో పాటు నాయకులు ఉన్నారు.

# ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రజలు, గిరిజనులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ అంకిత్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. దుర్గాదేవి మహిషాసురుడిపై విజయం సాధించిన సందర్భంగా విజయదశమిని జరుపుకుంటారని, శ్రీరాముడు



రావణుడిపై గెలిచిన విజయానికి ప్రతీకగా కూడా ఈ పండుగకు ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. జమ్మి ఆకుల పూజ, రావణ దహనం వంటి సంప్రదాయాలు పండుగలో భాగమని తెలిపారు. జిల్లాలోని కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో, సుఖశాంతులతో దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా 9వ రోజు ఉత్సవాలు

### మహిషాసురమర్దినీ అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** కేశవాపురం జగన్నాథపురంలోని పెద్దమ్మగుడి శ్రీ కనకదుర్గ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజు ఆదివారం అమ్మవారు మహిషాసురమర్దినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, చండీహోమం, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొనేరు సత్యనారాయణ (చిన్ని) దంపతులతో పాటు దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం సహస్రదీపాలంకరణ, హాస్యవల్లరి, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

**నేడు విజయదశమి వేడుకలు**

విజయదశమి సందర్భంగా మంగళవారం ఉదయం పూర్ణాహుతి, సాయంత్రం అమ్మవారి రథోత్సవం, శమీపూజ, తెప్పోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో దర్శనమివ్వనుండగా, భక్తుల కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు.

# డిజే సౌండ్‌లతో గుండె ఆగి మహిళ మృతి

### చెరువుమాధారంలో విషాదం
### ఒకే గ్రామంలో 9 డిజేల ఏర్పాటు
### హోరెత్తిన డిజె సౌండ్స్

**నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

డీజే శబ్దం వినగానే ఊపు వస్తుంది.నిర్వహాకులకు వినసోంపుగా ఉన్నా, వినే వారికి మాత్రం డేంజర్ అది. ఒక్కోసారి అది ప్రాణంతకంగా కూడ మారే అవకాశం లేకపోలేదు. హోరెత్తిన డిజె సౌండ్ లతో చెరువు మాదారం లో ఓ మహిళ మృతి చెందింది. ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాదారం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలో 15 కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా ఆదివారం పోటీలు పడి డిజేలను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవంలో పాల్గొనేందుకు అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన యలగాల భారతి (50) అనే వివాహిత మహిళ తన సమీప బంధువుల ఇంటి వద్దకు వచ్చారు.



గ్రామంలో జరిగే బతుకమ్మ సంబురాలలో పాల్గొన్నారు. అందరూ డిజే సౌండ్లతో ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. ఈ వేడుకలను చూసేందుకు వచ్చిన భారతి అత్యంత భయంకరమైన శబ్దం కలిగిన డిజే సౌండ్ లకు ఒక్కసారి గా కుప్పకూలింది. సహాచరులు వెంటనే వైద్యం కోసం భారతిని నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. కానీ అప్పటికే మృతి చెందిందని వైద్యులు పేర్కొన్నారు. దసరా పండుగ కు అన్న ఇంటికి వచ్చిన భారతి డిజే సౌండ్ లతో అనంత లోకాలకు వెళ్లింది. అప్పటి వరకు ఆనందోత్సవాల మధ్య ఉన్న బతుకమ్మ సంబురాలు తీవ్ర విషాదం అలుముకుంది. అమె మృతితో ఇటు చెరువుమాదారం, అటు అప్పలనరసింహాపురం గ్రామంలో విషాదం అలుముకుంది. గ్రామంలో ఒకే రోజు ఉత్సవం జరుపుతుండటంతో ఇక్కడ డిజేల కొరత ఉండటంతో ఏపీ నుంచి డిజేలు తెప్పించారు. ఉత్సవాల పేరుతో అత్యంత భయకరమైన డిజే సైండ్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తుంటే చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె సంబంధిత జబ్బులు కలిగిన వారంతా ప్రాణాలను భయం గుప్పిట్లో పెట్టుకుని గడిపామని పలువురు చెబుతున్నారు. డీజే లు ఏర్పాటు చేయవద్దు అంటూ పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత వదిలేస్తున్నారు. డీజే నిర్వహాకులు పాటలతో సందడి చేస్తున్నారు. సందడి బాగానే ఉంది.కానీ అది ప్రమాదకరంగా మారుతుంది. పోలీసులు పట్టి పట్టనట్లుగా వివరిస్తున్నారు. దీంతో డీజే నిర్వహాకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చెరువుమాధారం లో ఇంత పెద్ద ఎత్తున డిజేలు ఎలా పెట్టారు. వారికి అనుమతి ఉందా, ఓ మహిళ మృతి కి కారకులు ఎవరూ అనే ప్రశ్న అందరిని తొలిచి వేస్తోంది.

# యువకుడి మృతితో మిస్టరీ..

**అఖిల్ మరణం వెనుక అసలేం జరిగింది?**
**ఎదురుగడ్డ రైల్వే ట్రాక్ వద్ద కలకలం..**
**పాత గొడవలపై అనుమానాలు**
**20 ఏళ్ల యువకుడి మృతిపై వీడని సందేహాలు..**
**వెలుగులోకి రావాల్సిన ఘటన పూర్వాపరాలు**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

ఆ యువకుడి మృతికి కారణమేంటి? స్నేహితుల మధ్య వివాదాలు ప్రాణం తీసే స్థాయికి చేరాయా? లేక ఘటన వెనుక మరేదైనా కారణం ఉందా? భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ రైల్వే ట్రాక్ సమీపంలో మేది అఖిల్ (20) మృతిచెందిన ఘటన ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది. యువకుడి మృతితో స్థానికంగా చర్చ మొదలైంది.వివాదాలే విపత్తుకు దారితీశాయా?స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. అఖిల్‌తో పాటు మరికొందరు యువకుల మధ్య గతంలో గొడవలు జరిగినట్లు ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో పాత కక్షలే ప్రస్తుత ఘటనకు కారణమై ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ప్రచారానికి సంబంధించి అధికారిక నిర్ధారణ లేదు. ఘటనకు ముందు ఏం జరిగింది? అఖిల్ ఎవరితో ఉన్నాడు? అతడి మృతికి దారితీసిన పరిస్థితులేమిటి? అన్న ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది.అనుమానాలెన్నో.. సమాధానాలేవీ?రైల్వే ట్రాక్ సమీపంలో యువకుడు మృతిచెందడం, స్నేహితుల మధ్య పాత వివాదాలున్నాయన్న ప్రచారం ఘటనపై ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ప్రచారమే వాస్తవం కాదు. మృతికి గల కారణాన్ని నిర్ధారించాలంటే ఘటనాస్థల పరిస్థితులు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలు, ఇతర



ఆధారాలను పరిశీలించాల్సి ఉంటుంది.దర్యాప్తుతోనే అసలు విషయం వెలుగులోకి!అఖిల్ మృతిపై అన్ని కోణాల్లో విచారణ జరిగితేనే ఘటన వెనుక ఉన్న వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. స్నేహితుల మధ్య ఘర్షణ జరిగిందా? పాత కక్షల పాత్ర ఉందా? లేక మరేదైనా కారణమా? అన్నది తేలాల్సి ఉంది. యువకుడి మృతిపై నెలకొన్న సందేహాలకు పోలీసుల దర్యాప్తే సమాధానం చెప్పాల్సి ఉంది. అప్పటివరకు ఎలాంటి నిర్ధారణకు రావడం సరికాదు.

# బతుకమ్మ ఉత్సవాల్లో సందడి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి

**తల్లాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని సందడి చేశారు బిల్లుపాడు తల్లాడ పినపాక గ్రామాల్లో మహిళతో కలిసి బతుకమ్మ ఆడారు మరికొన్నిచోట్ల బతుకమ్మకు పూజలు కూడా నిర్వహించి మహిళలతో మమేకమయ్యారు





తల్లాడ పినపాక లో మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి శాలువాలతో సత్కరించారు పినపాక రామాలయంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు సహచరి కవిత ఆలయ కమిటీ చైర్మన్ నర్వనేని లక్ష్మణరావు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు వారితో కలిసి కోలాటం ఆడారు కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీ రెడ్డి గోవింద శ్రీనివాసరావు జక్కంపూడి కిషోర్ బిల్లుపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి దీవెన కృష్ణయ్యతుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లికార్జున్ మారెళ్ళ తాళ్ళ జోసెఫ్ మమత పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఉప సర్పంచ్ స్వరూపారాణి అమరం రాము గుర్రం అనిత సునీత ఆళ్ల శ్రీ వేణి దగ్గుల భద్రారెడ్డి మొక్క బసవయ్య బొడ్డు రామ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# మహాకాళి దేవి అవతారం

**తల్లాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త**

తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదవ రోజు మహంకాళి దేవిగా అలంకరించారు సందర్భంగా పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ మాధవిలు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## బతుకమ్మ పూల కోసం వెళ్లి చెరువులో మునిగి వ్యక్తి మృతి

### అశ్వాపురం కాల్వ బజార్‌లో విషాదఛాయలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19:**

బతుకమ్మ పండుగ కోసం తామర పూలు సేకరించేందుకు వెళ్లిన కుర్సం లక్ష్మయ్య (57) చెరువులో మునిగి మృతి చెందాడు. అశ్వాపురం మండల కేంద్రంలోని కాల్వ బజార్‌కు చెందిన లక్ష్మయ్య ఆదివారం భద్రయ్య కుంటలో పూలు కోస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం చెరువులో వెతకగా, నీటిలోని తీగల మధ్య చిక్కుకున్న ఆయన మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీ రయ్యారు.కాల్వ బజార్‌లో విషాదం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బావిలో పడి యువకుడు మృతి

**కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త ) :**

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు చనిపోయిన సంఘటన ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం,లింగరాంతండాలో సోమవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగరాంతండకు చెందిన



డీగ్రీ చదువుతున్న విద్యార్ది బానోతు అజయ్ (19) తన వ్యవసాయ బావిలో ఉన్న మోటారును ఉదయం ఆన్ చేయుటకు వెళ్ళి, తాడు సహాయంతో బావిలోకి దిగుతుండగా, తాడు జారి బావిలో పడి చనిపోయాడు.దీంతో తల్లి బానోతు వనిత ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోస్టు మార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయవద్దు

**మార్కెట్లో ఉన్న ధరలకు తక్కువగా కొనుగోలు చేస్తే ఉపేక్షించం**
**మద్దతు ధర ప్రకారమే మార్కెట్కు రుసుం చెల్లించాలి**
**మార్కెట్ కమిటీ విజిలెన్స్ సభ్యుడు నరేష్ కుమార్ హెచ్చరిక**

**తల్లాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మార్కెట్లో మిర్చి పత్తి ధాన్యం వ్యాపారాలు చేసే వారు తప్పకుండా మార్కెట్ నుండి లైసెన్స్ పొందాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మార్కెట్లనుండి కొనుగోలు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ ప్రకారం రుసుం చెల్లించాలని మార్కెట్ కమిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడైన వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ నరేష్ కుమార్ హెచ్చరించారు సోమవారం తల్లాడ లో వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు ప్రకారం వారి నుండి రుసుం తీసుకొని బిల్లు చెల్లించారు అనంతరం సహాయ కార్యదర్శి వలసాల వెంకటేశ్వర్లు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారులు కొందరు మార్కెట్లో కొనుగోలు చేసిన పంటలకు మార్కెట్ రుసుం చెల్లించే సమయంలో తక్కువ చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అలాంటి వాటిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు పంట పండించే రైతుల నుండి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే కొనుగోలు చేయాలని ఎవరైనా తక్కువకు కొనుగోలు చేసినట్లు రుజువైతే మార్కెట్ యాక్ట్ ప్రకారం ప్రాస్క్యూషన్ కూడా చేయడం జరుగుతుందని హెచ్చరించారు ప్రభుత్వం నిర్దేశించిన ధరల కలుగ్నున గా వ్యాపారులు వ్యవహరించాలని కార్యదర్శి విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సిబ్బంది నాగభూషణం ఎం.డి పాషా పాల్గొన్నారు




# కల్తీ నెయ్యి తయారీపై అధికారుల దాడులు

**నెయ్యి తయారీ**

**కేంద్రంలో తనిఖీలు..**

**ముడి పదార్థాలు స్వాధీనం**

**అశోక్‌నగర్‌లో ఆహార**

**భద్రతా శాఖ తనిఖీలు**

**ప్రయోగశాల నివేదికతో**

**కల్తీ నెయ్యి వ్యవహారంపై స్పష్టత**

**కల్తీ అనుమానంతో**

**నెయ్యి నమూనాల సేకరణ**

**భద్రాచలం, అక్టోబర్ 19( ప్రభాతవార్త):**

భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారనే అనుమానంతో జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. భద్రాచలం టౌన్ పోలీసుల సహకారంతో చేపట్టిన ఈ తనిఖీల్లో 30 కిలోల డాల్డా, 10 లీటర్ల నెయ్యి, 15 లీటర్ల పామాయిల్, మూడు కిలోల వెన్నను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన యువరాజ్ అనే వ్యక్తి సుమారు రెండు నెలల క్రితం భద్రాచలం వచ్చి అశోక్‌నగర్ కాలనీలో నెయ్యి తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అక్కడ లభించిన ఆహార పదార్థాల నమూనాలను సేకరించి నాణ్యతా పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. పరీక్షల నివేదిక వచ్చిన తర్వాతే నెయ్యిలో కల్తీ జరిగిందా లేదా అన్నది నిర్ధారణ కానుంది. గతంలోనూ ఇదే కుటుంబానికి చెందిన మరో వ్యక్తి కల్తీ నెయ్యి తయారీ వ్యవహారంలో పట్టుబడినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుత ఘటనకు సంబంధించి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సాయంత్రం భద్రాచలం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారి శరత్ హెచ్చరించారు. ఆహార పదార్థాల తయారీదారులు, విక్రయదారులు తప్పనిసరిగా ఆహార భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని తెలిపారు.



## తాళిపేరు చివర భూములకు సాగునీరు అందించాలి

**దుమ్ముగూడెం: ప్రభాత వార్త (అక్టోబర్ 19)**



దుమ్ముగూడెం మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందించాలని ఆ ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు దుమ్ముగూడెం మండలంలోని నందులచిలక రామారావుపేట రేగుబల్లి కొత్త దంతనం కొత్త మారేడుబాక పాత మారదుబాక తూరుబాక సింగవరం గ్రామపంచాయతీలలో రైతుల వేసిన పంటలు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందక ఎండిపోయే పరిస్థితి ఉన్నందున తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత రైతాంగం సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు నిరంతరం నీటి సరఫరా చేయవలసిన తాలిపేరు అధికారులు నడికుడిలోని గేట్లు ఆపి మూడు రోజులపాటు నీటిని నిలుపుదల చేయడం వలన తాళి పేరు కెనాల్ లోని చివర భూములు ఎండిపోయే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిరంతరం నీరు అందించి గిరిజన రైతులను ఆదుకోవాలని సాగునీటి సరఫరా పై జిల్లాకలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు

## పర్ణశాల దేవాలయంలో హోమ పూజలు

**నూతనంగా దేవాలయం నిర్మించి 52 సంవత్సరాలు పూర్తి**

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 19)**



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన పర్ణశాలలోని ఉన్న దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు పర్ణశాలలోని నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం 52 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయం జీర్ణోద్ధరణ చేశారు స్వామివారి ఆలయంలో 19 నుండి 21 వరకు సుందరకాండ పారాయణం హోమం తదితర కార్యక్రమాలను ఆలయ వేద పండితులు శాస్త్రయుక్తంగా నిర్వహిస్తున్నారు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాపూర్ణాహుతి శ్రీస్వామివారికి కళ్యాణం పట్టాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు అదే రోజు సాయంత్రం శమీ పూజ చేయనున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ అధికారులు వేద పండితులు విజ్ఞప్తి చేస్తున్నారు

## అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

**తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి**

**పంచాక్షరయ్య చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్లూరి పంచాక్షరయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్నప్రసాదం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో డాక్టర్ విష్ణు దంపతులు

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు**

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి స్తూ డాక్టర్ విష్ణు దంపతులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావంతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం డాక్టర్ విష్ణు దంపతులు ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తితో మొక్కులు సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ద్వారా డాక్టర్ విష్ణు దంపతులు అమ్మవారి సేవలో భాగస్వాముల య్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్య క్రమాలు నిర్వహించడం సమాజంలో భక్తిభావాన్ని, సేవా స్ఫూ ర్తిని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తుల రాకతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రంగు రవితేజ కొడపాక అభిసాయి ,కణసాని నూతన్ కణసాని బాలాజీ ,కణసాని నాగబ్రాహ్మాచారి ,యాలబాక వినోద్ యాలబాక హేమంత్ మహాదేవ హేమంత్ ,కణసాని భార్గవ్ నవీన్ ,కణసాని గిరిధర్ ,మాడుగుల ప్రశాంత్ ,కణసాని సంజయ్,ఆలయ కమిటీ సభ్యులు, శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి స్తూ.. విజయదశమి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో,



ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు.

# నవంబర్ 15 నాటికి వెలుగుమట్ల కాలనీ నిర్మాణాలు పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**అక్టోబర్ నెలాఖరులోగా అన్ని ఇళ్ల స్లాబుల నిర్మాణం పూర్తి చేయాలి.**

**ప్రతి మూడు రోజులకు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి**

**నవంబర్ 8 నాటికి ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఏర్పాటు పూర్తి చేయాలి.**

**డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వెలుగుమట్ల కాలనీ ప్రారంభోత్సవం.**

**వెలుగుమట్ల కాలనీని పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల.**



ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 19: (ప్రభాతవార్త)

వెలుగుమట్ల కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీలో చేపడుతున్న అన్ని మౌళిక వసతుల పనులను నవంబర్ 15వ తేదీ నాటికి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం వెలుగుమట్ల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పరిశీలించి, మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల కాలనీలో నిర్మాణం ప్రారంభించిన 300 ఇళ్లను నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి నిర్మాణ స్థితిగతులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్తికావాల్సిన పనులు, పనుల పురోగతితో కూడిన నివేదికను ప్రత్యేకంగా సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని సూచించారు. ప్రతి రోజూ పనులను పర్యవేక్షి స్తూ, ప్రతి మూడు రోజులకు ఒకసారి పురోగతి నివేదికను కలెక్టర్‌కు అందించాలన్నారు. అన్ని ఇళ్లను ఒకే నమూనాలో, ఆకర్షణీయంగా నిర్మించాలని, ఒకే రంగులో తీర్చిదిద్దాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి పగలు, రాత్రి పనులు కొనసాగించాలని ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరులోగా అన్ని ఇళ్ల స్లాబుల నిర్మాణం పూర్తి చేయాలని, విద్యుత్ పనులను కూడా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.

**కాలనీలో అన్ని మౌళిక వసతులు ఒకేసారి పూర్తి చేయాలి:**

ఇళ్ల నిర్మాణంతోపాటు రహదారులు, డ్రైనేజీలు, ఎనిమిది దుకాణాలతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్, బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రం తదితర మౌళిక వసతుల పనులను కూడా నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అన్ని పనులను సమాంతరంగా చేపట్టాలని, ఏ పనిలోనూ జాప్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటికి త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి, ఇంటి వద్దనే త్రాగునీటి కుళాయి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కాలనీకి అవసరమైన రహదారులను నిర్మించాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్ ప్రతి మూడు రోజులకు ఒకసారి కాలనీని సందర్శించి పనుల నాణ్యత, పురోగతిని స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో వెలుగుమట్ల కాలనీని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.

**దీపావళి నాటికి సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఏర్పాటు:**

కాలనీలోని ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన అనుమతులను ఇంధన శాఖ కార్యదర్శి ద్వారా పొందేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నవంబర్ 8వ తేదీ దీపావళి నాటికి సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా కాలనీ ప్రారంభోత్సవం:**

వెలుగుమట్ల కాలనీని డిసెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అప్పటికి కాలనీలోని అన్ని ఇళ్లు, రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌళిక వసతులు అందుబాటులోకి రావాలని స్పష్టం చేశారు. కాలనీకి సంబంధించిన పేరును ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని తెలిపారు. గతంలో ఇక్కడ జరిగిన పరిణామాలను వివరిస్తూ, పేదల పేరుతో కొంతమంది భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించారని, కోర్టు నిర్ణయం ప్రకారం జిల్లా యంత్రాంగం ఆక్రమణలను తొలగించిందని మంత్రి పేర్కొన్నారు. అదే ప్రాంతంలో మోసపోయిన పేదలకు శాశ్వత నివాసాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వివరించారు. పేదలకు న్యాయం చేస్తూ ఆదర్శ కాలనీగా, వెలుగుమట్ల కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కాలనీల్లో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో, అలాంటి సదుపాయాలన్నింటినీ వెలుగుమట్లలోని పేదలకు ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి తెలిపారు. ఇళ్లతోపాటు రహదారులు, డ్రైనేజీలు, బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం వెలుగుమట్లలో ఆదర్శవంతమైన కాలనీని నిర్మిస్తోందని అన్నారు. గతంలో జరిగిన దోపిడీని ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు, వారికి కల్పిస్తున్న సదుపాయాలను కూడా ప్రజలకు స్పష్టంగా వివరించాలని మంత్రి సూచించారు.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు ప్రాధాన్యం:**

తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు ఖర్చు చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల స్థాయిపై ఆసక్తి వ్యక్తమవుతోందని, ఇటీవల తమిళనాడు పర్యటన సందర్భంగా అక్కడి వారు తెలంగాణలో ఇన్ని సంక్షేమ పథకాలను ఎలా అమలు చేయగలుగుతున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. పేదల సంక్షేమాన్ని ప్రధాన ఎజెండాగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, దీపక్ చౌదరి, కమర్తపు మురళి, కిషోర్, సాధు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి విజయం

**విజయదశమిధర్మ పరిరక్షణకు ప్రతీకగా దసరా పండుగ**

**జమ్మి ఆకుల్లో బంగారు సిరులు..**

**బంధుమిత్రుల్లో ఆత్మీయబతుకమ్మ**

**సంబరాలతో పల్లెల్లో పండుగ శోభ**

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):

భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగ తెలంగాణలో విశిష్ట స్థానం సంపాదించుకుంది. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి సంకేతంగా విజయదశమిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పురాణాల ప్రకారం మహిషాసురుడిని దుర్గాదేవి సంహరించిన సందర్భం, రావణుడిపై శ్రీరాముడు సాధించిన



విజయానికి గుర్తుగా విజయదశమిని భావిస్తారు. తొమ్మిది రోజులపాటు దేవీ నవరాత్రులు నిర్వహించి, పదో రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు.




## దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం అర్బన్ అక్టోబర్ 19 (ప్రభాత వార్త )



దసరా పండుగను పురస్కరించుకొని ప్రజలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలతోపాటు దేవీ శరన్నవరాత్రుల దుర్గమ్మ పూజల పర్వదినాలకు కొనసాగింపుగా విజయ దశమిగా జరుపుకునే దసరా పండుగకు తెలంగాణ ప్రజా జీవనంలో ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు. కార్యదీక్షులను అపజయాల నుంచి విజయాల దిశగా నడిపిస్తూ, ఏనాటికైనా ధర్మానిదే అసలు విజయం అనే స్పూర్తిని దసరా పండుగ మనకు అందిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో బతుకమ్మతోపాటు విజయ దశమి స్పూర్తి ఇమిడి ఉన్నదని, అదే స్పూర్తితో బీఆర్ఎస్ పాలనలో ప్రజలను విజయాల దిశగా నడిపించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు ఓటమి నుంచి గెలుపు దిశగా పయనించాలని ఆకాంక్షి స్తూ నిత్య శుభాలతో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా దీవించాలని దుర్గామాతను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రార్థించారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు శెట్టి

ఖమ్మం అర్బన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త )



ఖమ్మం జిల్లా సోదరలకు సోదరీమణులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియచేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు..ఈ విజయ దశమి అందరికి మరిన్ని విజయాలు చేకూర్చాలని, అమ్మవారి కటాక్షం ఉండాలని జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అందరికి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాదివాస్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే (ప్రజావాణి ) కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన పలువురు బాధితులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక వివాదాలు, భూ తగాదాల విషయంలో ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి చట్టప్రకారం స్పందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.






# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

**పాల్వంచలో ఘనంగా సద్దుల**

**బతుకమ్మ వేడుకలు..**

**అర్ధరాత్రి వరకు సంబరాలు**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం పాల్వంచ, పాతపాల్వంచ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన, పాతపాల్వంచ కార్పొరేటర్



కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. చింతల చెరువు కట్ట, బాపూజీనగర్, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, రాతిచెరువు ఘాట్లతో పాటు పాతపాల్వంచలోని పలు బజార్లు, సాయినగర్ ప్రాంతాల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ ఆటపాటలతో సందడి చేశారు. కొత్వాల దంపతులు వేడుకల్లో పాల్గొని మహిళలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాధిస్తూ పూలతో బతుకమ్మను పేర్చి సామూహికంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటుతుందన్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనికి రైతుల వినతి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



లక్ష్మీ ృదేవిపల్లి మండలం రేగళ్ల రెవెన్యూ పరిధిలో 2021లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన గిరిజన రైతులకు రైతు బీమా వర్తింపజేయాలని కోరుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులు అందుతున్నప్పటికీ రైతు బీమా రావడం లేదని తెలిపారు. గత రెండేళ్లలో సుమారు 10 మంది రైతులు మరణించినా వారి కుటుంబాలకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు బీమా వర్తింపజేసి, బాధిత కుటుం బాలకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వాంకుడోత్ సురేష్, గుగులోత్ రాంకోటి, తేజావత్ శ్రీను ఉన్నారు.

## పేద కుటుంబాలకు పథకాలే అండ

**కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి ృ, షాదీముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి ృ, షాదీము బారక్ పథకాల కింద 76 మందికి రూ.76.08 లక్షలు అందించినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద 181 మందికి రూ.70.49 లక్షల చెక్కులు పంపిణీ చేశామన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారంగా మారకూడదని, అనారోగ్యంతో బాధపడే పేదలకు వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ సాయం మరింత సులభంగా అందేలా చూడాలని సూచించారు. మేయర్ మూడ్ గణేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

**చుంచుపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



ఎన్‌కే నగర్ బాబు క్యాంప్‌లో ఎంఎస్‌కే యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో హెచ్ఎండీఏ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకురాలు జీవన్‌బాబు- విజయబాయి దంపతులు, రవికిరణ్ (ఐఆర్ఎస్)-సాయి రోహిత దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మిడిదొడ్డి సంపత్, రేగళ్ల రాజేష్, కడలి సాయి చంద్ర, ఎర్రబోయిన వంశీ, అజీమ్ ఖాన్, పల్లపు రాజేష్, చరణ్, లక్కీ, పునీత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పౌరాణిక నాటకాలతో అలరించిన కళాకారులు

**పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రేక్షకులను**

**ఆకట్టుకున్న రంగస్థల ప్రదర్శనలు**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన పౌరాణిక నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాకాలపాటి రోశయ్య చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు తమ నటనతో అలరించారు. సత్యహరిశ్చంద్ర నాటకంలోని వారణాసి సన్నివేశంలో హరిశ్చంద్రుడిగా రసూల్, నక్షత్రకుడిగా ఖాసిం అద్భుతంగా నటించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. అలాగే శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకంలో కక్కయ్యగా షేక్ మోలా, ముత్తిగా షేక్ ఖాసిం తమ నటనతో ప్రేక్షకులను రంజింపజేశారు. రావణబ్రహ్మ ఏకపాత్రాభినయంలో పాకాలపాటి చౌదరి, శ్రీనుభాషా, పాతూరి రామ్మోహన్‌రెడ్డి, అక్బర్ బాషా, హార్మోనియంపై అమ్మయ్య నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమ్మవారి సన్నిధిలో అన్నదానం పవిత్రం

**పాతపాల్వంచ మైసమ్మతల్లి**

**ఆలయంలో అన్నసంతర్పణ ప్రారంభం**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

అమ్మవారి సన్నిధిలో అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైనదని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాతపాల్వంచ గడియకట్ట, రజక బజార్‌లోని శ్రీ మైసమ్మతల్లి ఆలయంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**భక్తిశ్రద్ధలతో మహిళల సందడి**

**పాల్వంచ, అక్టోబర్ 19,ప్రభాత వార్త:**



సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని శాస్త్రి రోడ్డులో గల శ్రీ రామాలయ భజన మందిరంలో ఆదివారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు,పెద్దలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో ఆడిపాడుతూ సంబరాలు జరుపుకున్నారు. వందలాది మంది మహిళా భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.వేడుకలకు హాజరైన మహిళా భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు,చల్లటి మంచినీటి సదుపాయం కల్పించగా,నారాయణ సేవా సమితి మంచినీటిని అందించింది.కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ మాజీ ధర్మకర్త,వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ పర్యవేక్షి ంచారు.వందలాది బతుకమ్మలు ప్రదర్శనకు వచ్చినప్పటికీ,నిర్ణీత నిబంధనల ప్రకారం మహిళా జడ్జిల బృందం ఎనిమిది మంది విజేతలను ఎంపిక చేసింది.స్వర్ణ లక్ష్మీ ృ జ్యువెలరీ అధినేత ఆడెపు నాగరాజు-భువన



దంపతులు,ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్-రాజ్యలక్ష్మి ృ దంపతుల సహకారంతో విజేతలకు బహుమతులు అందజేశారు.మొదటి మూడు స్థానాల్లో నిలిచిన శ్రీలక్ష్మి ృ, బచ్చు స్వప్న, లావణ్యలకు బంగారు నాణేలు బహుమతిగా అందించగా,మిగిలిన ఐదుగురు విజేతలకు రూ.1,000 విలువైన ఫ్యాన్సీ చీరలను బహుకరిం చారు. కార్యక్రమాన్ని వేద పండితులు వంశీకృష్ణమాచార్యులు,దోమల కిషోర్, ఆలయ సిబ్బంది కాశి,శివ ,నరసమ్మ పర్యవేక్షి ంచారు. బతుకమ్మలను ఎంపిక చేసిన మహిళా జడ్జిలుగా పెండ్యాల రోజాలక్ష్మి ృ, చలవాది రాజ్యలక్ష్మి ృ,డోగుపర్తి శ్వేత,ఆడెపు భువన,పసుమర్తి శాంతి,వారణాసి ధనలక్ష్మి ృ,వంకధార ఇందిరా,మహిపతి పార్వతి వ్యవహరించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

**విజయానికి సమష్టిగా కృషి చేయాలి**

**నూతి సత్యనారాయణ, పోట్ల నాగేశ్వరరావు**

మధిర అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాబోయే ఉమ్మడి ఖమ్మంనల్గొండవరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పోట్ల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారంమధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ఐదు మండలాల స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను వివరించాలని సూచించారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు అయ్యారా లేదా పరిశీలించాలని, నమోదు కాని వారికి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎన్నికలపై అవగాహన కల్పించాలని, అన్ని అనుబంధ విభాగాలు చురుకుగా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపీ యాదవ్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపుడి బుచ్చి రామయ్య, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రామ కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుతూమాటి నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ఆటో పల్టీ: 9 మందికి గాయాలు

చర్ల,అక్టోబర్ 19, ( ప్రభాతవార్త )

చర్ల మండల పరిధిలోని పూసుగుప్ప గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి





పనుల కోసం వచ్చిన కూలీలు దశరా పండుగను పురస్కరించుకొని స్వగ్రామం అయిన చత్తీస్‌గఢ్ లోని రాంపురం గ్రామానికి ఆటో వెళ్తున్న క్రమంలో పూసుగుప్ప గ్రామ శివారులో ఆటో



అదుపు తప్పి లోయలోని దీసుకెళ్లింది. ఈ క్రమంలో ఆటోలో ప్రమాణిస్తున్న వారిలో 9మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో మడకం లక్ష్మీ మడివి హోషి మడకం లక్కీ నూప మంజుల వట్టి దేవి కుంజా ఉంగి లక్ష్మీ నాందే కు గాయాలవ్వగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ప్రమాధం జరగడానికి



గల కారణం పరిమితికి మించి ప్రమాణికులను ఎక్కించడంతోనే ఈ ప్రమాదం జరిగిఉంటుంది..

# బతుకమ్మ వేడుకల్లో కరాటే క్రీడాకారిణి శ్రీవిద్యకు ఘన సన్మానం.

పాల్వంచ,అక్టోబర్ 19,ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కొత్త సూరారం గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి జూనియర్ కళాశాల విద్యార్థిని, కరాటేలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భుక్య శ్రీవిద్యను గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు కరాటే క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ విద్య అయిన కరాటేను



అభ్యసించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలని ఆకాంక్షించారు. ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు శిక్షణలో భుక్య శ్రీవిద్య ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించి గ్రామానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భుక్య జ్యోతి, మాజీ ఎంపీటీసీ భుక్య శంకర్, గ్రామ నాయకుడు భుక్య కిషన్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని భుక్య శ్రీవిద్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించే అవకాశాలు పెరుగుతాయని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు.

# కిడ్నీ బాధితుడికి ఓపెన్ ఐస్ సొసైటీ రూ 8 వేల ఆర్థిక సహకారం

హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 19, ప్రభాత వార్త:

కిడ్నీల సమస్య తో బాధప డుతున్న హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందపు రానికి చెందిన ఆసోదు నరసింహారావుకు సోమ వారం పట్టణానికి చెందిన ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛం ద సేవా సంస్థ ఆధ్వర్యం లో రూ. 8వేలు ఆర్థిక సహా యం అందజేశారు. సుతారి కార్మికుడి గా పనిచేసే నరసింహారావు గత కొన్ని నెలలుగా రెండు కిడ్నీలు దెబ్బతిని ఉపాధికి దూరం కావడం బాధాకరమన్నా రు. రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబానికి చెందిన నరసింహారావుకు వైద్య పరీక్షలు, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యు లు, మిత్రులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. సమాజంలోని సే వాభావం, దాతృత్వం ఉ న్నవారు ఇలాంటి బాధితు లకు తమ వంతు సహకా రం అందించాలని సంస్థ నిర్వాహకులు కోరారు.




## మాజీ ఎమ్మెల్యే సండ్రను సన్మానించిన ఆలయ కమిటీ



తల్లాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్ గ్రామాల్లో శ్రీ శివగిరి మణికంఠ క్షేత్రం ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి పూజ లు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు సండ్రను సన్మానించారు. ఆయన వెంట దొడ్డ శ్రీనివాసరావు రెడ్డెం వీర మోహన్ రెడ్డి నువ్వా మురళీధర్ రావు మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు గుర్రాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఈ దసరా ప్రజల జీవితాల్లో నూతన విజయాలు నింపాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



ఈ దసరా పర్వదినం ప్రజల జీవితాల్లో నూతన విజయాలను నింపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ఆకాంక్షించారు. విజయదశమిని పురస్కరించుకుని ఆయన ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. చెడుపై సాధించిన విజయానికి నిదర్శనంగా జరుపుకునేది విజయదశమి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో తులతూగాలన్నారు. ప్రజలంతా ఐఖ్యమత్యంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని కోరారు.

## కార్మికులకు విజయదశమి శుభాకాంక్షలు :

## ఏరియా జిఎం వెంకటరమ ణ

రుద్రంపూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి దసరా పండుగను కార్మికులు వారి కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకోవాలని ఏరియా జిఎం వెంకటరమణ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సమేతంగా పండుకొని జరుపుకోవాలని, పండుగలంటే ఐక్యతకు నిదర్శనమని అదే ఐక్యతతో కార్మికుల అధికారులు సంస్థ ప్రగతికి మరింత తోడ్పాటును అందించాలని ఆకాంక్షించారు.

## మహాకాళి దేవి అవతారం

తల్లాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త



తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదవ రోజు మహాకాళి దేవిగా అలంకరించారు సందర్భంగా పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ మాధవిలు పాల్గొన్నారు

# కోటి ఆశలతో... కోట మైసమ్మ వైపు..!!

**కోరిన కోర్కెలు తీర్చే బంగారం కోట మైసమ్మ**

**మహా జాతర వైపు భక్తుల అడుగులు**

**ప్రతి ఏటా పెరుగుతున్న భక్తుల తాకిడి**

**భక్తుల వసతులపై ప్రత్యేక ఏర్పాట్లు**

**జాతరకై పోలీసుల పటిష్ట బందోబస్తు**

ఇల్లందు అక్టోబర్ 19, ప్రభాతవార్త,:

కోటి ఆశలతో భక్తులు కోట మైసమ్మ అమ్మవారి దర్శనం కోసం తరలివస్తున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని కోట మైసమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం దసరా పర్వదినం సందర్భంగా ప్రారంభమయ్యే ఈ జాతర భక్తజన సందోహం మధ్య కన్నుల పండువగా కొనసాగుతుంది. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా కోట మైసమ్మ అమ్మవారు విరాజిల్లుతుండటంతో ఏటా భక్తుల సంఖ్య పెరుగుతోంది. తమ కష్టాలు తొలగాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, కోరిన కోర్కెలు నెరవేరాలని అమ్మవారిని వేడుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.





### కోరిన కోర్కెలు తీర్చే బంగారం కోట మైసమ్మ

కోట మైసమ్మ అమ్మవారిపై భక్తులకు అపారమైన విశ్వాసం ఉంది. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. దీంతో దసరా పండుగ రోజున ప్రారంభమయ్యే మహా జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటాయి.

### మహా జాతర వైపు భక్తుల అడుగులు

దసరా పర్వదినం నుంచి కోట మైసమ్మ జాతర సందడి మొదలైంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే తరలివస్తుండటంతో జాతర ప్రాంతంలో సందడి నెలకొంది. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అమ్మవారి నామస్మరణలు, పూజలు, మొక్కుల సమర్పణలతో జాతర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

### ప్రతి ఏటా పెరుగుతున్న భక్తుల తాకిడి

కోట మైసమ్మ అమ్మవారిపై భక్తులకు ఉన్న నమ్మకం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో ప్రతి సంవత్సరం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. దసరా పండుగను పురస్కరించుకుని అమ్మవారి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతరలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### భక్తుల వసతులపై ప్రత్యేక ఏర్పాట్లు

మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధం, రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం ద్వారా జాతరను సజావుగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది.

### జాతరకు పోలీసుల పటిష్ట బందోబస్తు: సీఐ నునావత్ సాగర్



కోట మైసమ్మ మహా జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కీలకంగా మారింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోట చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం అవసరం. భక్తుల రాకపోకలకు ఆటంకాలు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేలా పోలీసు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

మొత్తంగా కోటి ఆశలతో కోట మైసమ్మ అమ్మవారి సన్నిధికి చేరుకుంటున్న భక్తులతో మహా జాతర ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది. అమ్మవారి ఆశీస్సులు తమ కుటుంబాలపై ఉండాలని భక్తులు కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.

# కల లేని సౌధంగా మారుతున్న మధిర ఏరియా ఆస్పత్రి

**అత్యుత్సాహ ప్రచారాలతో వైద్య సేవల్లో స్తబ్దత**

**ఆసుపత్రిలో సేవలపై తరచూ విమర్శలు**

**మాకొద్దు ఈ కొలువులు అంటూ వెళ్ళిపోతున్న వైద్యులు**

**కోట్లు వెచ్చించి కట్టిన ఆసుపత్రి కి అన్నీ ఉన్న ఆదరణ కరువు**

**ముందు చూపులేని గత పాలకుల నిర్ణయాలకు మూల్యం**

**అవసరమైన పరికరాల కోసం రూ 3.5 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం**

**అయినా తప్పని ఉనికి కోసం రాజకీయ విమర్శలు**

( మధిర ప్రభాతవార్త)

గత పాలకులు ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు దూర దృష్టితో తీసుకున్న నిర్ణయం మధిర కు వరంతో కూడిన శాపంగా మారింది... ముందు చూపులేని కొంతమంది నాయకుల నిర్ణయం కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన ఆసుపత్రిలో అందే సేవలు పేద మధ్యతరగతి వర్గాలకు ఎండమావిగా మారింది... పట్టణ నడిబొడ్డులో నిర్మాణం చేపట్టాలన్న నాటి సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క తలంపుకు అడ్డు పుల్ల వేసి నిర్మాణం చేపట్టిన సౌధం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో లేని దుస్థితికి మారింది... కోట్ల రూపాయలతో నిర్మించినట్లు చెబుతున్న ఈ ఆసుపత్రి భవన నిర్మాణంలో పైన పటారం లోన లటారం అన్నట్లు గట్టి వానొస్తే వర్షం గదుల్లో పడుతున్న పరిస్థితి..కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించక, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తికాకుండానే అత్యుత్సాహంతో హడావుడిగా ప్రజాప్రతినిధులు ప్రారంభించేసుకోవాలనుకున్నారు. చివరి క్షణంలో కాంట్రాక్టర్ మోకాళ్ళడ్డడంతో ఆస్పత్రి లోగుట్టు బయటపడింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసుపత్రి వ్యవహారాలపై ఆస్పత్రి ప్రారంభానికి రక్షణ చర్యలపై అధికారులతో సమీక్షి ంచారు. ఆస్పత్రి అయితే కట్టారు కానీ వైద్య సేవలు అందించేందుకు పరికరాలు లేవంటూ అసలు లోపాల కబురు వైద్యాధికారులు వెల్లడించడం తో కోట్ల రూపాయల నిధులను వెచ్చించి ఆలస్యంగా దృష్టి సారించి ఎట్టకేలకు ఆస్పత్రిని ప్రారంభించారు.

### వ్యయంగా మారిన ఉచిత ప్రభుత్వవైద్యం



పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలకు దూరంగా ఆసుపత్రి నిర్మాణం చేపట్టడంతో ఇక్కడికి వెళ్లేందుకు పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణ శివారులో ఉన్న ఆస్పత్రి వద్దకు వెళ్లాలంటే 100 నుండి 150 రూపాయలు ఆటోలకు చార్జీలుగా చెల్లించాల్సి వస్తుండడంతో, ప్రైవేట్ ఆస్పత్రి కి వెళ్లే వారి సంఖ్య పెరిగి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేవారి సంఖ్య చాలా తగ్గిపోయిందనేది యదార్థం.

### సేవలపై నిత్యం విమర్శల లక్ష్యంగా

వంద పడకల ఆసుపత్రి కి అవసరమైన వైద్యులు సిబ్బందిని నియమించే ప్రక్రియ ఎట్టకేలకు పూర్తి చేసినప్పటికీ తరచుగా ఆసుపత్రి పై కొంతమంది పని కట్టుకొని చేస్తున్న విమర్శలు వైద్యులు సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న దురుసు విధానాలు నిబద్ధతతో పనిచేస్తున్న వారికి ఇబ్బందిగా మారింది. వైద్యులు సిబ్బంది ఆసుపత్రికి విధులకు చేరుకోవడానికి రవాణా పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న స్థితి. వెరసి ఇటీవల కాలంలో ఆసుపత్రికి ఆపాయింట్ అయిన వైద్యులు తాను ఇక్కడ వై ద్య విధులు చేయలేమంటూ వెళ్ళి పోతున్న పరిస్థితి.. పట్టణంలో ఉన్న పాత ఆసుపత్రి నిర్వహణ సమయంలో ఎంతో కొంత వైద్య సేవలతో పాటు అధికారులు ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ, బాధ్యతల నిర్వహణకు దోహదపడేది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులతో ఆసుపత్రికి ఆ నలుగురేదిక్కన్న రీతిలో నిర్వహణ పర్యవేక్షణ అనివార్యమైంది అన్న అభిప్రాయం వైద్యుల అధికారుల నుండి వెల్లడవుతున్న అంశం.

### కోట్లు వెచ్చించినా తప్పని రిఫరల్

అన్ని వైద్య సేవలను కల్పించే విధంగా కోట్ల రూపాయలతో మౌలిక వసతులు ఏర్పాటుచేసినా వైద్యం చేయాల్సిన వైద్యులు ప్రత్యామ్నాయాలను వెతుక్కుంటూ ఉండడం అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా మధిర ఏరియా ఆసుపత్రి పరిస్థితులు మారుతున్నాయి...

### అధికారులు ప్రజా ప్రతినిధుల నిరక్ష్య వైఖరి మరో శాపం

రోగానికి మందు వేయాల్సిన పరిస్థితులను గుర్తించాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు ఇటీవల కాలంలో తరచూ కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తుండడం తో ప్రభుత్వ కొలువులు వద్దంటూ వైద్యులు వెళ్ళిపోతుండడం అంతర్గత అంశం. ఇందుకు ప్రధానంగా ఆసుపత్రికి వచ్చేందుకు రవాణా సౌలభ్యం తో పాటు ప్రభుత్వం అందించే వేతనాల కంటే కార్పొరేట్ ఆసుపత్రిలో పార్ట్ టైం చేసుకున్నా లక్షలు వస్తాయి అన్న అభిప్రాయాలు కొందరు వైద్యులు వెల్లడించడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా, కొంతమంది వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూనే ప్రైవేట్ ఆస్పత్రులను కొనసాగిస్తుండటం వీరు సమయపాలన పాటించకపోవడం కూడా కారణంగా మారింది.. దీంతో పాత ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) నయం అన్న పరిస్థితి ప్రజల్లో నెలకొంది.పట్టణ నడిబొడ్డులో ఉన్న సమయంలో ఏదో సమయంలో వైద్యులు సిబ్బంది రాకపోకలను పేషెంట్లకు అందుతున్న సేవలను పరిశీలించే అవకాశం అటు ప్రజాప్రతినిధులకు ఇటు అధికారులకు కలిగేది. సుదూరంగా ఉన్న ప్రస్తుత ఏరియా ఆసుపత్రిలో ఎప్పుడు ఎవరు వస్తున్నారు ఎప్పుడు ఎవరు వెళ్తున్నారు? ఏ వైద్యుడు అందుబాటులో ఉన్నారు అనేది చెప్పే పరిస్థితి మృగ్యం అంటే అతిశయోక్తి కాదేమో...

### రూ.3.5 కోట్లు విడుదల. ఉపయోగ పడేనా?

ఇదిలా ఉండగా ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు డిప్యూటీ సీఎం 3.5 కోట్లు విడుదల చేయడం జరిగింది. అయితే ఈ నిధులతో కొనుగోలు చేసే అత్యంత విలువైన పరికరాలు ప్రజా వైద్య సేవలకు ఉపయోగపడతాయా అన్న సందేహాలు వైద్య సిబ్బంది లోనే వ్యక్తం కావడం పరిస్థితులకు అద్దం పడుతుంది.

### ఉన్నత స్థాయి సమీక్షతోనే ఏరియాఆసుపత్రిలో సేవలు

నియోజకవర్గ కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఏరియా ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు ప్రత్యేక పర్యవేక్షణతో పాటు ఉన్నత స్థాయి సమీక్ష తప్పనిసరి. ఆస్పత్రి వైద్యులతో పాటు సిబ్బందితో అంతర్ముఖ సమీక్ష నిర్వహించినప్పుడే వారి నుండి బాధ్యతాయుత మనసేవలందే అవకాశం ఉంది. ఈ దిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టి సారించి ప్రజారోగ్యంపై ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సేవలు అన్ని వర్గాలకు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం రాజకీయాలకతీతంగా ప్రజల్లో ఉంది...

# ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 19: (ప్రభాతవార్త)

ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.



రఘునాథ పాలెం మండలం బూడిదెం పాడు గ్రామానికి చెందిన కే సంపత్ కుమార్, తన భార్య బానోతు సోనాలీ పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామానికి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ జూన్ 9/ 2025న రోడ్డు ప్రమాదంలో మరణించారని, ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన పెన్షన్, ఇన్సూరెన్స్ డబ్బులు ఇంకా అందలేదని, తమ చెల్లింపులకు సంబంధించిన ఫైలు ఎంపీడీవో కార్యాలయం నుంచి పంపలేదని తెలిసిందని, తమకు కారుణ్య నియామకం కూడా ఇంకా కాలేదని తమ పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు అదేవిధంగా కారుణ్య నియామకం అయ్యే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగరం బురాన్ పురం కు చెందిన క్షత్రివాణి బాయి సర్వేనెంబర్ 4/అ/1/1/2 లో గల బోరుబావి మీటర్ తన తండ్రి పేరు మీద ఉందని ఆ భూమి తనకు రిజిస్ట్రేషన్ చేశారని తన తండ్రి మరణించారని, మీటర్ పేరు మార్చాలని అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని, విద్యుత్ మీటర్ తన పేరుకు మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఎన్పీ.డీ.సీ.ఎల్ ఇంజనీరింగ్ అధికారి కి రాస్తూ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు.

రఘునాథ పాలెం మండలం వేప కుంట్ల గ్రామానికి చెందిన కృష్ణయ్య, తనకు గ్రామంలో 700 చదరపు గజముల స్థలం ఉందని, అందులో తన ఇద్దరు కుమారులు ఇండ్లు నిర్మించుకున్నారని, తన కుమారులు తనను చూడటం లేదని, తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ఆనకట్ట పై ఇసుక బస్తాలు

**ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపునకు తక్షణ చర్యలు చేపట్టాలి.**

**విజయ దశమి రోజు పనులు ప్రారంభించాలి.**

**మూడు జిల్లాల తాగునీటి అవసరాల కోసం రక్షణ చర్యలు.**

**నవంబర్ నుంచి సీతమ్మ సాగర్ పనులు**

**నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి.**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్ట ను రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆనకట్ట వద్ద నీటి నిల్వను పెంచేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలఐ అధికారులతో సమీక్షి ంచారు. అంద ుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవం తంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దుమ్ముగూడెం ఆనకట్ట పూర్తి నీటి నిల్వ సామర్థం 0.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 0.5 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.గోదావరి నదిలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుకూలమైన పరిస్థితులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. దుమ్ముగూడెం ఆనకట్ట నుంచి మూడు జిల్లాలకు తాగునీరు అందించాల్సి ఉన్నందున, రానున్న నెలల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులకు కారణమవుతున్న సూపర్ ఎల్‌నినో భూతం ప్రభావంతో రానున్న కాలంలో తీవ్రంగా ఉండే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, దక్షి ణ భారతదేశంలో వర్షపాతంపై కూడా ప్రభావం పడుతుంది అని తెలిపారు. ఇప్పటికే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రానున్న వేసవిలో నీటి లభ్యతపై ఆందోళన నెలకొందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ జలవనరులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న వేసవిలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, దీంతో విద్యుత్ వినియోగం, డిమాండ్ కూడా పెరిగి విద్యుత్ కొరత ఏర్పడే పరిస్థితులు తలెత్తవచ్చని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని అన్నారు.రానున్న వేసవిలో విద్యుత్ కొరత తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని నీరు,విద్యుత్ వనరుల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ముగూడెం ఆన కట్ట వద్ద సుమారు ఒక మీటరు ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసుకునే అవకాశాలను పరిశీలిం చాలని ముఖ్యమంత్రి, నీటిపా రుదల శాఖ మంత్రి సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని, విజయదశమి పండుగ రోజైనా పనులకు ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఇసుక బస్తాల ఏర్పాటు ద్వారా సాధ్యమైనంత



ఎక్కువ నీటిని నిల్వ చేసుకునేలా ఇంజనీరింగ్ అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నీటి ప్రవాహం తగ్గకముందే పనులు పూర్తి చేసి నీటిని నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఒక టీఎంసీ కంటే ఎక్కువ నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటే, రానున్న నెలల్లో మరింత కాలం తాగునీటి అవసరాలను తీర్చవచ్చని తెలిపారు. ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపు చర్యలతో పాటు నీటి వినియోగాన్ని కూడా నిరంతరం పర్యవేక్షి ంచాలని మంత్రి అధికారులకు సూచించారు. సమీపంలోని ప్రైవేటు జలవిద్యుత్ కేంద్రానికి నీటి వినియోగం విషయంలో తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆనకట్టలో తగినంత నీటి నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీటి అవసరాలకు సరిపడా నీరు నిల్వ ఉన్నప్పుడు, అదనంగా ప్రవహించే మిగులు నీటిని మాత్రమే ఇతర అవసరాలకు వినియోగించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. పంటల సాగుకు ఎకరానికి లక్ష నుంచి రెండు, మూడు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవసరమవుతున్న నేపథ్యంలో పంట చేతికొచ్చే సమయంలో నీరు, విద్యుత్, భూగర్భ జలాల కొరత ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల సాగుకు ముందే నీటి లభ్యత,విద్యుత్ సరఫరా,భూగర్భ జలాల పరిస్థితులను అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.తక్కువ వ్యవధిలో దిగుబడి, ఆదాయం వచ్చే కూరగాయలు, పప్పుదినుసులు వంటి పంటలను అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా సాగు చేయాలని మంత్రి సూచించారు. ఒకటి లేదా రెండు తడులతో పంట చేతికి వచ్చే అవకాశాలను పరిశీలించాలని, అధిక నీరు అవసరమయ్యే పంటల సాగు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా అధిక పెట్టుబడుల తో పంటలు సాగుచేసి నష్టపోవడం కంటే, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం మంచిదని అన్నారు . వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు అందించాలని ఆదేశించారు.ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం,నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు,డిఈ శ్రీనివాస్,, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్,గాదె కేశవరెడ్డి,నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు,ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు అభినందనలు.



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19:**
అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాక రాములు బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల మడుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చా నర్సింహారావు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తూము రాఘవులు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ పాల్గొని కాక రాములును అభినందించారు.

## ఎల్నినో తో, నీరు, విద్యుత్ కొరత
## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మేళ్ళచెర్వు,అక్టోబర్19 ప్రభాతవార్త**



మండలంలోని రైతువేదికలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి జాటోత్ పద్మ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో ప్రాజెక్టులలో నీటికొరత, అధిక ఉష్ణోగ్రతలు, అధిక విద్యుత్ కొరత, ఇంకా అనేక వాతావరణ ముఖ్య సమస్యలపై రైతులంతా ఆలోచించి పైర్లు, పంటల విషయంలో చాలా చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలను సక్రమంగా పొందుటకోసం రైతులంతా తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. ఇంకా వ్యవసాయదారులకు అనేక సలహాలను, సూచనలను ఇచ్చారు. ఈ సమావేశాలలో ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల పెద్దలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవికి కుంకుమ
## అర్చనలు, అభిషేకములు



**మేళ్ళచెర్వుఅక్టోబర్ 19 ప్రభాతవార్త**
స్థానిక శ్రీ దుర్గాదేవి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి, శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో విజయదశమి దసరా దేవీశరన్నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ప్రతి దేవాలయంలో అమ్మవారిని శ్రీ మహిషాసురమర్దినిదేవి అమ్మవారిగా అలం కరిచారు. కుంకుమ పూజలు, వివిధ అభిషేకములు, మంగళ హారతులు, హెమములు, విశిష్టయాగములు, గోమాతకు పూజలు, గుడ సేవలు, అన్న ప్రసాద వితరణ, వివిధ పారాయణములు, దైవనామస్మరణ భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో పరిశ్రమల కాలనీలలో గల దేవాలయాలలో మహిషాసురమర్ధిని దేవీ అమ్మవారికి భక్తి శ్రద్దలతో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సీతా కుమారి, శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, భానుకిరణ్శర్మ, సాయి మహేష్ శర్మ, వీణాసాయి, శ్రీనివాస వెంకటరామ శర్మ, నర్సింహాచార్యులు, రంగ భట్టరా చార్యులు, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, వెంకట ప్రసాదా చార్యులు, వాసుదేవా చార్యులు, శేషాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కాక రాములుకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి
### ఎమ్మెల్యే పాయం,మంత్రి తుమ్మలకు కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



గొందిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాక రాములును బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఒరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన నాయకుడికి తగిన గుర్తింపు లభించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. కాక రాములుకు వైస్ చైర్మన్ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తుమ్మలచెరువును తక్షణమే నింపాలి
## సీపీఎం మండల నాయకులు దండి రాములు

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



మారెల్లపాడు ప్రాజెక్టు నుంచి లిఫ్ట్ ద్వారా తుమ్మలచెరువును తక్షణమే నింపి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని సీపీఎం మండల నాయకుడు దండి రాములు డిమాండ్ చేశారు. ఇతర ప్రాంతాలకు నీటిని తరలించేందుకు మోటార్లు నడుస్తున్నప్పటికీ, పినపాక నియోజకవర్గంలోని చెరువులకు నీరు అందించడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయమని విమర్శించారు. తుమ్మలచెరువును నింపితే ఆయకట్టు రైతులకు సాగునీరు అందడంతోపాటు, పరిసర ఐదు నుంచి ఆరు గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు. గోదావరిలో నీటి లభ్యత తగ్గకముందే ప్రభుత్వం స్పందించి, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించి చెరువును నింపాలని కోరారు. రైతులు, ప్రతిపక్ష నాయకులు పార్టీలకతీతంగా ఐక్యమై తుమ్మలచెరువు నిండే వరకు మంత్రులు, అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని దండి రాములు పిలుపునిచ్చారు.

## అమాత్యులూ.. తుమ్మలచెరువును నింపేది ఎప్పుడు..?
### చెరువు అభివృద్ధికి రూ.25 కోట్లు కేటాయించాలి
### మాటలు కాదు,కార్యాచరణ కావాలి: మర్రి మల్లారెడ్డి

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



తుమ్మలచెరువు నాదంటిరి, మరి చెరువును నింపేది ఎప్పుడు, అభివృద్ధికి రూ. 25 కోట్లు కేటాయించేది ఎప్పుడు, అంటూ నెల్లిపాక సొసైటీ మాజీ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు అశ్వాపురం లోమంత్రి తుమ్మల పర్యటన సందర్భంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాగ్దానాలు కాకుండా ఆచరణలో పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందించాలని, అశ్వాపురం మండల రైతుల అవసరాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. తుమ్మలచెరువును పూర్తిస్థాయిలో నింపడంతో పాటు ఆధునికీకరణ, కట్ట బలోపేతం, అలుగు సమీపంలో ఉన్నతస్థాయి వంతెన నిర్మాణం, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ. 25 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాటలు కాదు, చేతల్లో అభివృద్ధి చూపించాలి అని పేర్కొంటూ, తుమ్మలచెరువులోకి సాగునీరు ఎప్పుడు విడుదల చేస్తారని, అభివృద్ధి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారనే అంశాలపై ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వాలని మర్రి మల్లారెడ్డి కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చెరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**
ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. నెహ్రూనగరులోని అమ్మమ్మ ఇంటిలో కాగితశ్రీ రంజిత్ (19) అనే యువకుడు తన తల్లిదండ్రులు విడివిడిగా ఉంటున్నారనే మనస్థాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అమ్మమ్మ పానుగంటి కుమారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## తుమ్మలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 19;**
అశ్వాపురం మండలం అమ్మగారి పెల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిలువను పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకునేందుకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వీర రాఘవులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలిపి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

## మణుగూరులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**
మణుగూరులో మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విని, సీఐ నాగబాబు సంయుక్తంగా సోమవారం తనిఖీలు నిర్వహించారు. మెడికల్ షాపుల లైసెన్సులు, మందుల నిల్వలు, గడువు ముగిసిన ఔషధాలు, కొనుగోలు బిల్లులు, విక్రయ రికార్డులను పరిశీలించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఫార్మసిస్ట్ అందుబాటులో ఉండటం తదితర అంశాలను కూడా వారు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు : ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



పినపాక నియోజకవర్గ ప్రజలందరికీ పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు దసరా పండుగ సందర్భంగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సోమవారం విలేకరుల తో మాట్లాడారు దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, విజయాలు తీసుకురావాలని కోరుకున్నారు. పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఇల్లందు ఏరియాలో ఘనంగా ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ సంబరాలు

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు ఇల్లందు సింగరేణి ఏరియాలో అంబరాన్నంటాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం జేకే కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు వి. రమ ముఖ్య అతిథులుగా హాజరై గౌరీ పూజ నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను స్టేడియానికి తీసుకొచ్చి, వాటి





చుట్టూ వలయాకారంలో తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడారు. ఆటపాటలు, నృత్యాలతో స్టేడియం పండుగ శోభను సంతరించుకుంది. బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి, మహిళల ఐక్యతకు ప్రతీక అని అతిథులు పేర్కొన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉందన్నారు. బతుకమ్మ పాటల్లో కుటుంబ అనుబంధాలు, ప్రేమాభిమానాలు, భక్తి, ప్రకృతిపై ప్రేమ ప్రతిబింబిస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.వేడుకల్లో భాగంగా సింగరేణి కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బతుకమ్మలను ప్రదర్శించారు. అందంగా అలంకరించిన బతుకమ్మల్లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సొలేషన్ బహుమతులను నగదు రూపంలో అందజేశారు. మహిళల సంప్రదాయ ఆటపాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మల నిమజ్జనం కోసం స్టేడియం ప్రాంగణంలో ప్రత్యేకంగా తాత్కాలిక నీటి కొలనును ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా ముగిశాయి.

# ఆధార్ లో మార్పులు..ఇక సులభం.

**ఏన్కూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త**

:ఆధార్ కార్డులో పేరు..ఇంటిపేరు.. చిరునామాలలో స్పెల్లింగ్స్..భాషా పరమైన తప్పులను భారత విశిష్ట ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ ఉడాయ్ )పరిష్కార మార్గాన్ని సులభతరం చేసింది.ఇకపై పలు రకాల మార్పులను ఎంతో సులభంగా తెచ్చేలా కొత్త నిబంధనలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆధార్ లో పేరు..ఇంటిపేరు..చిరునా మాలోని స్పెల్లింగ్స్ తప్పులను సరి చేయడం ఇప్పుడు మరింత సులభమైంది.అలాగే వివాహము.. విడాకుల అనం తరం మహిళలు తమ ఇంటి పేరును సులువుగా మార్చుకునేందుకు ఉడాయ్ వెసులుబాటు కల్పించింది.అంతే కా దు ఆధార్ లో కొంతమంది అలియాస్ పేరుతో రెండు పేర్లు ఉన్న వారు ఇప్పుడు తాము శాశ్వతంగా వినియోగించు కునే ఒక పేరునే ఆధార్ లో పెట్టుకునే అవకాశం కల్పించింది. పేరు..ఇంటిపేరు.. చిరునామాలలో ఎలాంటి తప్పులు ఉన్నా ఉడాయ్ జారీ చేసి నా నిర్దేశించిన డాక్యుమెంటలతో ఆధార్ కేంద్రానికి వెళ్లి రూ. 75 చెల్లించి సులువుగా మా ర్చుకోవచ్చు.అయితే పేరు పూర్తిగా మార్చుకోవాలంటే మాత్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ తప్పనిసరి. చిన్నపాటి సవరణలు.. పేరు.. ఇంటిపేరు.. చిరునామాల లోని చిన్నపాటి సవరణలను మైనర్ కరెక్షన్ కేటగిరి లో సరిచేసుకోవచ్చు. పొట్టిగా ఉన్న పేర్లను కుదించడం..పూర్తిగా మార్చడం.. ఇంటిపేరు తొలగించడం..జోడించడం.. పేరు క్రమాన్ని మార్చుకోవడం..ఉచ్చరణ పరంగా ఒకేలా ఉండే అక్షర దోషాలను ఈ కేటగిరిలో సరిచేసుకోవచ్చు.అయితే వీటికి సంబంధించిన ఏదైనా డాక్యుమెంట్ సమర్పిస్తే సరిపోతుంది. ఉదాహరణకు ఆర్.కే ప్రసాద్ ను..రాయ ల కృష్ణ




ప్రసాద్ గా మార్చుకోవచ్చు.ఇందుకోసం ఏదైనా గుర్తింపు పత్రం ఉంటే సవరింపు చేసుకోవచ్చు. వివాహము/ విడాకుల సందర్భాలలో .. మహిళలకు సంబంధించిన ఇంటి పేరు మార్పులు వివాహము..విడాకుల సందర్భాలలో అవసరం పడుతుంది. ఇందుకు సంబంధించిన గుర్తింపు పత్రంతో పాటు అవసరమైన అఫి డవిట్ (అనెక్సర్ డి ) సమర్పించాల్సి ఉంటుంది.బాల్ ఆధార్ లోని బేబీ ఆఫ్ స్థానములో పిల్లల పేరు నమోదు చే సేందుకు ఐడెంటిటీ ప్రూఫ్..రిలేషన్ షిప్ (బంధుత్వం) ప్రూఫ్ సమర్పించాలి.అలాగే డ్రాఫ్ / అలియాస్ తొలగింపు కు నేందుకు మెర్జర్స్ అయితే సంబంధిత గుర్తింపు పత్రంతో పాటు ఐడెంటిటీ ప్రూఫ్..అనెక్సర్ ఈ అఫిడవిట్ సమర్పిం చాలి.అలాగే మైనర్లు అయితే..సంబంధిత గుర్తింపు పత్రంతోపాటు ఐడెంటిటీ ప్రూఫ్..రిలేషన్ షిప్ ప్రూఫ్..పాటుగా అనెక్సర్ ఎఫ్ అఫిడవిట్ సమర్పించాలి. వివరాలు నమోదు లోపాలు.. ఆధార్ నమోదు సందర్భంలో సరైన పత్రాలు ఇచ్చినప్పటికీ వివరాలు నమోదు చేయడంలో అక్షర దోషాల కారణంగా ఆధార్ కార్డులో వివరాలు తప్పుగా పడితే సవరించవచ్చు.ఇందుకు సంబం ధించిన అఫిడవిట్ తోపాటు ఐడెంటిటీ ప్రూఫ్..రిలేషన్ షిప్..ప్రూఫ్ సమర్పించాలి.మైనర్ల డేటా తప్పుల సవరణకు ప్రత్యేకమైన మైనర్ అఫిడవిట్ (అనెక్సర్ సీ) సమర్పించాలి. భాషా మార్పులు..




ఆధార్ పేరు..చిరునామా వివరాలు ఇంగ్లీష్ తో పాటు తెలుగులో కూడా ఉంటాయి.అయితే ఇంగ్లీష్ లో పేరు సరిగ్గా ఉండి..తెలుగులో తప్పుగా ఉంటే..సంబంధిత గుర్తింపు పత్రం..అఫిడవిట్ సమర్పించితే స వరించతారు. పేరు మార్పు గెజిట్.. ఆధార్ లోని వ్యక్తి పేరును..మార్చాలంటే మాత్రం తప్పనిసరిగా పేరు మార్చినట్లుగా..రా ష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ కావాలి.ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ కావాలి.ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ సమ ర్పించిన వారికే గెజిట్ లో ఉన్నట్లుగా పేరు మారుస్తారు.అయితే పేరు మార్పు అనేది ఒక్కసారి మాత్రమే. కేంద్రానికి వెళ్లాల్సిందే.. ఆధార్ లోని పేరు..ఇంటిపేరు..చిరునామా వివరాలు( డెమోగ్రాఫిక్ వివరాలు ) స్పెల్లిం గ్..భాషా పరమైన తప్పులు..ఇంటిపేరు మార్పులతో పాటు..పేరు మార్పులు..చేసుకునేందుకు సంబంధించిన డా క్యుమెంట్లు..అఫిడి విట్ల తో ఆధార్ సేవా కేంద్రానికి స్వయంగా వెళ్లాలి.అలాగే ఈ వివరాలు అప్డేట్ చేసుకునేందుకు బయోమెట్రిక్ అథెంటి కేషన్ పూర్తి చేశాక సంబంధిత డాక్యుమెంట్లు..అఫిడవిట్లు సమర్పించి రూ. 75 చెల్లించి సవ రణలు చేస్తారు.ఆధార్ సేవా కేంద్రంలో సవరణలు చేశాక వారం నుంచి..నెల రోజులలోపు మొబైల్ కు అప్డేట్ చేసిన ట్లుగా మెసేజ్ వస్తుంది.అలాగే తప్పులు..పొరపాట్లు సవరణ చేసిన ఆధార్ కార్డు ఇంటికి పోస్టులో వస్తుంది.

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. పట్టణంలోని నెహ్రూనగరులోని అమ్మమ్మ ఇంటిలో కాగితశ్రీ రంజిత్ (19) అనే యువకుడు తన తల్లిదండ్రులు విడివిడిగా ఉంటున్నారనే మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు.






## 14వ బస్తీలో ఘనంగా అమ్మవారి అన్నదానం

## అమ్మవారి పూజలో డి.ఎస్.పి వెంకన్నబాబు



**ఇల్లందు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇల్లందు పట్టణంలోని 14వ నంబర్ బస్తీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు వద్ద శ్రీదేవి కనకదుర్గాదేవి ఉత్సవ సమితి, 14వ బస్తీ యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి మహానైవేద్యం సమర్పించి, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భక్తిభావంతో పాటు సేవా దృక్పథాన్ని పెంపొందిస్తూ యువత ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త విశాల్ పాసి, స్థానిక నాయకులు, యువజన సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లాభాల బోనస్ కోసం జిఎం ఆఫీస్ ముట్టడి

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాత వార్త**

:సింగరేణి లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13వ తారీకు ప్రకటించిన నేటి వరకు కూడా బోనస్ పడలేదని ఈరోజు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, పి ఎస్ సి డబ్ల్యూ యు, టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో, ఈరోజు జిఎం ఆఫీస్ ముట్టడి చేసిన కార్మికులు, అనంతరం జిఎం కృష్ణయ్య ముట్టడి గేటు కాడికి వచ్చి యూనియన్ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ నెల 13న లాభాల వాటా ప్రకటన చేశారని వారు గుర్తు చేశారు. బోనస్ కాంట్రాక్టు కార్మికులకు వేయడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడిందని కాంటాక్ట్ కార్మికుల అంటే సింగరేణిలో అధికారులకు లెక్కలేదని వారు జిఎం దృష్టికి తీసుకుపోయారు. సింగరేణిలో పెద్దపెద్ద నినాదాలు ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం అంటారు కానీ కాంట్రాక్టు కార్మికుల ఎడల ఇంత నిర్లక్ష్యం ఎందుకని వారు ప్రశ్నించారు. అనంతరం జిఎం స్పందిస్తూ ఈ రోజు రాత్రి 8 గంటల వరకు మెజారిటీ కాంట్రాక్టర్లకు ఆన్లైన్లో పైసలు కొడతామని వారు నెట్ బ్యాంకింగ్ ద్వారా కార్మికుల అకౌంట్లో వేసే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంతో, కార్మికులు రేపు పండగ ఎట్లా చేసుకోవాలో సార్ అని జిఎం ని అడగడంతో జిఎం దాటవేశారు. అనంతరం సీఎం భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల ఎడల నిర్లక్ష్యం విడనాడాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి బి రామ్ సింగ్ ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న జిల్లా నాయకులు వేముల గురునాథం ఎం శ్రీను చిలకమ్మ రాధ స్వాతి, మన్నెమ్మ అరుణ సునీత విజయ మంజు మాధవి లింగం లక్ష్మణ్ ప్రణయ్ తరుణ్ జమున గంగ దుర్గా బాబురావు స్వాతి పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: రాబోయే ఉమ్మడి ఖమ్మంనల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని గండుగులపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన



కార్యాచరణ, క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసే విధానం, ఓటర్లకు ఎన్నికల ప్రాధాన్యతను వివరించాల్సిన అవసరంపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాధాన్యతతో కూడుకున్నవని, ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి, వారిని వ్యక్తిగతంగా కలిసి ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు నాయకులు కృషి చేయాలని తెలిపారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## కార్మికుల సమస్యల పరిష్కారానికి మహాధర్నాను విజయవంతం చేయాలి

దమ్మపేట రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 25, 26 తేదీల్లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ స్కీం వర్కర్లు, అసంఘటిత, సంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాన్ని రూ.42 వేలకు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, నాయకులు కపులూరి రామకృష్ణ, బాబురావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాళికాదేవిగా వాసవి అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



51వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 9వ రోజు సోమవారం అమ్మవారు భక్తులకు శ్రీ కాళికా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహావాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించగా ఈ కార్యక్రమంలో మొత్తం 04 దరఖాస్తులు అందాయి. శాఖల వారీగా అందిన దరఖాస్తులు పరిశీలిస్తే హౌసింగ్ ఇందిరమ్మ ఇళ్ళకై 1, విద్యుత్ శాఖ నుండి 1, రెవెన్యూ శాఖకు సంబంధించి 2 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి అందిన ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన డీఎస్పీ ఆదినారాయణ

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావులేకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## మంత్రి తుమ్మలను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలుపుతూ నియోజకవర్గ సమస్యలపై ఇరువురు చర్చించుకున్నారు. వేంసూరు మండల పరిధిలోని కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులతో పాటు సత్తుపల్లి, వేంసూరు మండలాలకు గోదావరి జలాలను అందించే టండుకు నాగుపల్లి వద్ద జరుగుతున్న పనుల వివరాలను మంత్రి తుమ్మలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ కమిటి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో అంబేద్కర్ !!యత్ కమిటి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బిఆరఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా బిఆరఎస్ నాయకులు సోయం వీరభద్రరావులు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే ఉన్నత స్థాయికి ఎదగగలరని మెచ్చా పేర్కొన్నారు. యువత క్రీడల్లో పాల్గొంటూ శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐకమత్యం లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతను సానుకూల మార్గంలో నడిపిస్తూ, గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు. అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ రూప్ సింగ్, రావూరి వీరయ్య, తిరువీధుల జేమ్స్, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీను పాల్గొన్నారు.



## ప్రజలకు కూనంనేని దసరా శుభా కాంక్షలు

కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



చెడు పై సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దశరా పర్వదినం ప్రతీ ఇంటా ఆనందం ఆయురారోగ్యాలు సిరి సంపదలు నింపాలన్నారు. ప్రజంతా ఐఖ్యమత్యంతో సోదరభావంతో ముందుసు సాగాలని పిలుపునిచ్చారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ ఇవ్వాలి

**సింగరేణి జీఎంకు ఐఎన్‌టీయూసీ నాయకుడు ఎండీ రజాక్ వినతి**

రుద్రంపూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణను పునఃప్రారంభించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కోరారు. ఈ మేరకు ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో యువత, మహిళలకు డ్రైవింగ్‌తో పాటు పలు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ అందించారని రజాక్ గుర్తుచేశారు. ఇలాంటి శిక్షణతో యువత నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి పొందడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# పండుగలను సామాజిక ఐక్యతకు వేదికలుగా ఉపయోగించాలి.

### తెలంగాణ నేలతో,ప్రకృతితో ముడిపడిన సంస్కృతి. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

బతుకమ్మ అంటే పూల పండగ మాత్రమే కాదు అని తెలంగాణ ప్రజల జీవన వైవిధ్యానికి,మహిళల సామూహిక శక్తికి, ప్రకృతితో మనిషికున్న అనుబంధానికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఆదివారం రాత్రి టేకులగూడెంలో సర్పంచ్ గుమ్మడి సందీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వారు ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. నేటి కాలంలో బతుకమ్మ పండుగను కేవలం సాంప్రదాయ వేడుకగా కాకుండా ప్రకృతి పరిరక్షణ, మహిళల గౌరవం, తెలంగాణ జానపదం,భాషా, యాస ల సంస్క ృతిక అంశాలతో జోడించి ఈ పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించని పూలు,సహజ పదార్థాలను ఉపయోగించి చెరువులు,కుంటలను కాలుష్యం నుంచి కాపాడాలని అన్నారు. జానపద పాటలు,పూల ఆరాధన,వ్యవసాయ జీవన నేపథ్యం మహిళల ఆత్మగౌరవం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు బతుకమ్మ విశిష్టతను విస్తరించే విధంగా తెలంగాణ ప్రజల కృషి ఉండాలని తెలిపారు. అనంతరం గ్రామంలో బతుకమ్మను పేర్చిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందించి మహిళలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కరరావు, వార్డు నెంబర్లు దోమల సీత, కోడం రమణ,మూడు లలిత,గుమ్మడి నరసింహ రావు,మూతి సుబ్బారావు, గొగ్గల కృష్ణ,గ్రామ ఉద్యోగస్తులు గుమ్మడి సమ్మయ్య,జోగ కవిత, పూనెం సక్కుబాయి,ఈసం పారిజాతం,గ్రామ పెద్దలు గుమ్మడి ఎర్రయ్య,కోడెం సీతారాములు,మూతి రామారావు,గొగ్గల రామారావు,బానోత్ మోహన్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే దంపతులు

### చండీ హోమం చేసిన ఎమ్మెల్యే

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

సింగరేణి కారేపల్లి మండలం ఉసిరికాయపల్లి కోట మైసమ్మ తల్లి ఆలయాన్ని సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లలిత దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు కోట మైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, ఆలయ ఈవో కే వెంకటయ్య ఆధ్వర్యంలో ఆలయ. మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో వేదపండితులు



యలమంచలి ప్రసాద్ శర్మ నిర్వహిస్తున్న చండీ హోమంలో ఎమ్మెల్యే దాంపతులు పాల్గొని పూజలు చేశారు. రాష్ట్రంలో కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ



అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చండీ హోమంలో ఎంపీడీవో పద్మ, తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఉసిరికాయలపల్లి సర్పంచ్ దంపతులు వరలక్ష్మి రాజు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# మహిషాసుర మర్దిని అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ విజయదుర్గ

### భక్తిశ్రద్ధలతో పూజలు,మహా చండీయాగం నిర్వహణ.

ఏన్కూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త

:శ్రీ విజయదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు సోమవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మారావుపేట..రాయమాదారం.. తూతక్క లింగన్నపేట..నాచారం,..ఏన్కూరు గ్రామాల్లోని వివిధ ఆలయ ప్రాంగణాలు..ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మను స్మరిస్తూ..శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణాలతో పాటు డాక్టర్ నరస య్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో..చెరువుకట్ట బజార్లోని దక్షిణముఖ అభయ ఆంజనేయస్వామి ఆ లయ ప్రాంగణంలో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు.ఆయా మండపాల్లో అమ్మవారిని మహిషాసుర మర్దిని రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు.దుష్టశిక్షణ.. శిష్టరక్షణకు ప్రతీక మహిషాసుర మర్దిని :దేవీ నవరాత్రుల్లో మహిషాసుర మర్దిని అలంకరణకు విశే ష ప్రాధాన్యం





ఉంది.ఆశ్వయుజ శుద్ధ నవమి సందర్భంగా దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించి దుష్టశిక్షణ..శిష్ట రక్షణ చేసిన దివ్యరూపాన్ని భక్తులు స్మరించుకుంటారు. ధర్మానికి విజయాన్ని చేకూర్చిన ఈ పవిత్ర దినాన్ని మహ ర్న వమిగా భక్తులు భక్తి, ఉత్సాహాలతో జరుపుకుంటారు.సింహవాహనంపై అధిష్ఠించిన అమ్మవారు పాశం..పరశు వు..త్రిశూలం..చక్రం..ఖడ్గం..విల్లు తదితర ఆయుధాలను ధరించి మహాశక్తి స్వరూపిణిగా దర్శనమిస్తారు.సకల దే వతల శక్తుల సమ్మేళనంగా వెలసిన ఈ రూపం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుంది.మహి షాసుర మర్దిని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల శత్రుభయం తొలగి..విజయాలు సిద్ధిస్తాయని భక్తుల వి శ్వాసం..శ్రీచక్ర ప్రతిష్ఠతో శాంతిస్వరూపిణిగా అమ్మవారు :విజయవాడ ఇంద్రకీలాద్రి పై వెలసిన కనకదుర్గమ్మ పూర్వ కాలంలో ఉగ్రరూపంలో దర్శనమిచ్చేదని పురాణ గాథలు తెలియజేస్తున్నాయి.ఆదిశంకరాచార్యులు అమ్మ వారి ఉ గ్రరూపాన్ని శ్రీచక్రంలో ప్రతిష్ఠించి..ఆమె శాంతిస్వరూపిణిగా భక్తులను అనుగ్రహించేలా చేశారని సంప్రదాయ కథనం. అప్పటి నుంచి జగన్మాత తన చల్లని చూపులతో సకల జీవకోటిని కరుణిస్తూ భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా పూజ లందుకుంటోందని వేదపండితులు వివరించారు.దుర్గాదేవిని భక్తితో పూజించడం ద్వారా సకల దేవతలను ఆరాధించిన ఫలం లభిస్తుందని వారు పేర్కొన్నారు..భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం :నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా.. రాత్రి ఆయా మండపాల్లో మహా చండీయాగం..నీరాజన కార్యక్రమం..మంత్రపుష్పం..తీర్థ ప్రసాద వినియోగం నిర్వ హించారు.వేదమంత్రాల నడుమ జరిగిన పూజా కార్యక్రమాలతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెల కొంది.ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ స భ్యులు, మ హిళలు, గ్రామ పెద్దలు,యువకులు,భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందారు.భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా మారాయి.అమ్మవారి నామస్మరణతో గ్రామాల్లో భక్తి భావం వెల్లివిరిసింది.

## జాన్ పహాడ్ గ్రామంలోమహా అన్నదానం

పాలకీడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో దసరా ఉత్సవాలు పురస్కరించుకొని దేవి నవరాత్రుల సందర్భంగా సోమవారం కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు సహాయ సహకారాలతో గొప్ప మహా అన్నదానం చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతీలాల్ నాయక్ జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కేలావత్ కిరణ్ కవిత ప్రారంభించి వారు ఇరువురు మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్ల అన్నదానం గొప్పదని గ్రామ ప్రజలు అంత కలిసి ఒక్క చోటే దేవి నవరాత్రులు బతుకమ్మ పండుగ వేడుకలు జరుపుకోవడం చాలా మంచి కార్యక్రమం అని దాతల సహకారంతో మహా అన్నదానం చేశారు.




## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



కామేపల్లి, అక్టోబర్ 19: ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ పరిధిలోని మాలోత్ తండాలో ఎక్సలెంట్ యూత్ ఆధ్వర్యంలో సద్దుల బతుక మ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళలు, చిన్నారులు,గ్రామస్తులు, యువజనులు





పెద్ద సంఖ్య లో పాల్గొని పూల బతుక మ్మలతో సందడి చేశారు. బతుకమ్మల చుట్టూ మహి ళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి.అనంతరం ఖివెళ్లి మళ్లీ రావమ్మా బతుకమ్మఖి అంటూ బతుకమ్మలకు వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు.ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్,ఎక్సలెంట్ యూత్ సభ్యులు,ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మహిళలు, వి బి జీ రాం జీ ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ రాజేష్ తదితరులు పాల్గొని ఈ వేడుకలను విజయవం తం చేశారు.

## మాదారం చెరువుని శుభ్రం చేయించిన సర్పంచ్

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

సింగరేణిమండలం మాదారం పెద్ద చెరువు లో వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ అజ్మీర ఉమానరేష్ చేపట్టారు. మాదారం పెద్ద చెరువులో బతుకమ్మ లను నిమజ్జనం, గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగింది. ఈ సందర్భంగా చెరువులో పూలు, ఆకులు, కొమ్మలకు నిలయంగా మారాయి. ఈ వ్యర్థాలు కుళ్ళి విషం గా అవకాశం ఉందని, గ్రామస్థులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉండటంతో సర్పంచ్ ఉమానరేష్ చెరువులో వ్యర్థాలను తొలగించే పనిని చేపట్టారు. గ్రామపంచాయతి సిబ్బంది చెరువులోని వ్యర్థాలను తొలగించి ట్రాక్టరు ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. ఇందిరమ్మ డైరెక్టర్లు అజ్మీర్ నరేష్, బట్టు నరసయ్య, రమేష్, వెంకన్న, పద్మ లు చెరువు శుభ్రపరిచే పనుల లో జీపీ వర్కర్స్ తో కలిసి శ్రమదానం చేసి గ్రామస్తుల ప్రసంశలు అందుకున్నారు.

## పింజరమడుగు లో నూతన బోరు మోటర్

కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామంలో నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేసి గ్రామస్తులకు నీటి సర ఫరా చేశారు.బోరు మోటర్ కాలిపోవడం దాని స్థానంలో నూతన బోరు మోటర్ ను కొనుగోలు చేసి అమర్చి నీటి సరఫరా చేయడం జరిగింద ని ఆ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ భాష, ఉపసర్పం చ్ వింజం నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి గోపిక తెలిపారు.5 హెచ్ పి నూతన బోరు మోటర్ ఫిట్టింగ్ తో గ్రామస్తులకు నీటి సరఫరా కొనసాగింది. గ్రామస్తులందరికీ తాగునీ టిని సరఫరా చేసేందుకే స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద నూతన బోరు మోటర్ ను ఏర్పాటుచేసి నీటిని విడుదల చేయడం జరిగిం దని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

# రోగుల పట్ల బాధ్యతగా మెలగాలి

## కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కల్లూరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావులతో కలిసి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవలను పరిశీలించిన అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ మరియు వైద్య సిబ్బందితో వారు ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది ఎంతో బాధ్యతగా మెలగాలని సూచించారు. దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి భరోసానిచ్చేలా వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్.. ఆసుపత్రి లో ఫ్రీజర్ బాక్స్, ఈసీజీ, ఎకో పరికరాలు త్వరగా అందించాలని కోరగా, ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు, అలాగే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, వైస్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, జిల్లెళ్ల స్వాతి భాస్కర్ రెడ్డి, కుంచాల గురవయ్య, ధరవత్ రవికుమార్, బొల్లెం ఉపేందర్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## అత్యంత వైభవంగా సాగుతున్న దసరా శరన్నవరాత్రి వేడుకలు

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కల్లూరు మున్సిపాలిటీలో దసరా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలోని బొడ్రాయి బజార్ నందు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ అన్నదాన కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, జిల్లెళ్ళ స్వాతి భాస్కర్ రెడ్డి,13వ వార్డు కాంగ్రెస్ నాయకులు కుసునూరు బాల నాగేశ్వరరావు, కుంచాల గురవయ్య, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హార్దిక్ చౌదరికి సన్మానం

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



నీట్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి, హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన హార్దిక్ చౌదరిని లింగగూడెం గ్రామంలో ఘనంగా సన్మానించారు. లింగగూడెం గ్రామానికి చెందిన నీలాద్రి గుడి చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు – రేణుక దంపతుల మనవడు, మల్లంపాటి రంజిత్ కుమార్ విష్ణుప్రియ దంపతుల కుమారుడైన హార్దిక్ చౌదరి నీట్ ఫలితాలలో ఆల్ ఇండియా స్థాయిలో 512 వ ర్యాంక్ సాధించి జిల్లాకు, గ్రామానికి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం అడ్వకేట్ కాటమనేని రమేష్ , వారి సతీమణి హార్దిక్ చౌదరిని శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.అలాగే గ్రామ పెద్దలు చీకటి రామారావు, పల్లపోతుల రామకృష్ణ, చెలుకాని నీలాద్రి బాబు, గోగినేని రమేష్, చీకటి రాజా, చీకటి శివకృష్ణ ప్రసాద్, వట్టికొండ పాపారావు, పోటు సుధాకర్ తదితరులు పాల్గొని హార్దిక్‌ను శాలువాలు కప్పి సన్మానించి, ఆశీర్వదించారు. భవిష్యత్తులో హార్దిక్ మరిన్ని గొప్ప విజయాలు సాధించి, ప్రజలకు సేవ చేసే గొప్ప వైద్యుడిగా ఎదగాలని గ్రామస్థులు ఆకాంక్షి ంచారు.

## దొడ్డా వెంకటేశ్వరరావు కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం కారాయిగూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దొడ్డా వెంకటేశ్వరరావు మరణించడంతో, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

పెనుబల్లి మండలంలో ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండల ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులను గుర్తించి, మండలవ్యాప్తంగా కొత్త ఓటరు నమోదులు పెద్ద సంఖ్యలో జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సండ్ర వెంకట వీరయ్య సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కీ.శే. కొత్తపల్లి పుల్లమ్మ దశదిన కర్మకు హాజరైన మట్టా దయానంద్

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కల్లూరు పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కీ.శే. కొత్తపల్లి పుల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఫిన్ బండి కష్టం.. డాక్టర్ సీటు లక్ష్యం

### సీఎంఆర్ కాలేజీలో అనూషకు ఎంబీబీఎస్ ప్రవేశం

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం వి.ఎం. బంజర్ గ్రామానికి చెందిన బజ్జూరి రాధాకృష్ణ వరలక్ష్మి దంపతుల కూతురు అనూష ఎంబీబీఎస్ సీటు సాధించి తన కలను నెరవేర్చుకుంది. ఈ దంపతులు చిన్నపాటి టిఫిన్ హోటల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ, పిల్లల చదువును మాత్రం ఆపకుండా ఎంతో కష్టపడి చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న అనూష చదువులో ఎప్పుడూ ముందుండేది. పదవ తరగతి సత్తుపల్లి బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో 9.2 గ్రేడ్ సాధించింది.ఇంటర్మీడియట్ ఖమ్మం అంబేద్కర్ కాలేజీలో961 మార్కులు తెచ్చుకుంది. నీట్ లో మంచి ప్రతిభ చూపి, రెండవ కౌన్సిలింగ్‌లో సీఎంఆర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంది. అనూష సోదరుడు కూడా చదువులో రాణిస్తూ ప్రస్తుతం బీటెక్ చదువుతున్నాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, పట్టుదలతో డాక్టర్ సీటు సాధించిన అనూషను గ్రామస్థులు, బంధువులు, మిత్రులు ఘనంగా అభినందించారు. అనూష భవిష్యత్తులో గొప్ప వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షి ంచారు.

## పడమట లోకారంలో మహాచండీయాగం

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



దసరా నవరాత్రి సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్ కళ్యాణపు నవ్య, వెంకటేశ్వరరావు (కొండలరావు) ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాల వారు చండీ యాగంలో పాల్గొని వేదమంత్రాలతో హోమములను, ఏర్పాటు చేసి పంచ అమృతాలతో చండీహోమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు ప్రధాన అర్చకులు, ఎలమంచిలి సత్యనారాయణ శాస్త్రి, మరియు 25 మందిపురోహితులు పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమ భవాని కమిటీ పడమట లోకవరం ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాల అమలు ఆగదు**
**రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**



**కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నవరాత్రులలో అమ్మవారిని నిష్టతో పూజించి, మనసులోని కోరికలన్నీ విజయదసరి రోజున అమ్మవారు తీర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. గతంలో ఎన్నికల





సమయంలో బొమ్మలు చూపించి, సినిమాటిక్ గా ప్రకటనలు చేసి మోసం చేసిన ప్రభుత్వాలలా కాకుండా, అర్హులైన పేదవాడెవరూ నష్టపోకుండా ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనేదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాదులో లక్ష ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా, హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. గ్రామీణ, తండా ప్రాంతాల్లో కూడా విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 30 వేల నుంచి 2 లక్షల 40 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇంకా ఎంత ఖర్చయినా మూడో, నాలుగో విడతల్లో ఇళ్లు కట్టిస్తామని, అర్హులందరికీ అందజేస్తామని మంత్రి అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందని మంత్రి అన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యుల నియోజకవర్గాల్లో కూడా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500 లు సన్నబియ్యానికి బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు భీమా అందిస్తున్నామని, మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, మరో 14,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో మరిన్ని ఇవ్వబోతున్నామని తెలిపారు. గత 33 నెలల్లోనే కేవలం మహిళా సంఘాలకు రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించామన్నారు. పేదవాడి కష్టం తెలిసిన మన ప్రభుత్వం, పేదవాడి ముఖంలో ఆనందం చూడటమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహశీల్దార్ సైదులు, హౌజింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలపిట్టను బంధించడం చట్టరీత్యా నేరం...

**ఫారెస్ట్ బీట్ ఆఫీసర్**

**కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :**

దసరా పండుగను పురస్కరించుకొని పాలపిట్టను బంధించడం పబ్లిక్ ఏరియాలో ప్రదర్శించడం చట్టరీత్యా నేరం అని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. సోమవారం కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహిస్తున్న కరపత్రాలను తహసిల్దార్ సైదులు,



ఎంపీడీవో జశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని కొన్ని ప్రాంతాలలో పాలపిట్టను బంధించి చూపించడం జరుగుతుందని అలా పాలపిట్టను ఎవరైనా బంధించి జన సందర్శనార్థం ఏర్పాట్లు చేస్తే చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా పాలపిట్టను బంధించి ప్రదర్శిస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల ప్రథమ కర్తవ్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాలపిట్టను రక్షించుకుందాం ప్రకృతిని కాపాడుకుందాం అనే నినాదంతో ప్రచార నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణికి హాజరైన అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రవి ప్రకాష్ జన్మదిన వేడుకలు..

**.ఖమ్మం టౌన్ ప్రభాతవార్త అక్టోబర్ 19**

శ్రీ భవ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ రవి ప్రకాష్ జన్మదిన వేడుకలు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆధ్వర్యంలో మయూరి సెంటర్ గల హాస్పిటల్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి ప్రకాష్ రిప్రజెంటేటివ్స్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్స్, పండ్లు పంపిణీ చేసి అనంతరం, రాజకీయ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పురస్కరించి పుష్పగుచ్ఛం అందించి డాక్టర్ రవి ప్రకాష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల వైద్యమే తన లక్ష్యం అంటూ, ఎంతోమంది పేద ప్రజలకు అతి తక్కువ ధరలో హాస్పిటల్ లో చికిత్స ప్రారంభించాను అదేవిధంగా శ్రీ భవ్య హాస్పిటల్ తరపున ఫ్రీ క్యాంపులు పెట్టి పేద ప్రజల





ఆరోగ్యాన్ని కాపాడటమే తన లక్ష్యం అంటూ రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను చేపడతానని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల సురేష్, గుండ్ల రవి బాబు, గుండ్ల ఆదిత్య, సందీప్, ఉపేందర్, మొదలగు వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## సార్ నా ఫించన్ ను పునరుద్ధరించండి..

**.ప్రజావాణిలో అధికారులను అభ్యర్థించిన వృద్ధురాలు**




**నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

సారూ..నా ఫించన్ ను పునరుద్ధరించండని మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన మాళోత్ రాజమ్మ అనే వృద్ధురాలు సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ లో వేడుకుంది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు రాజమ్మ కుటుంబ సభ్యుల సహాయంతో గ్రీవెన్స్ కు వచ్చారు. ఐరిష్ యాప్ లో నమోదు చేయకపోవటంతో తన ఫించన్ ను ఆగిపోయిందని వేడుకుంది. స్పందించిన నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా నేలకొండపల్లి నుంచి తిరుమలాపురం వరకు సెంట్రల్ లైటింగ్ వేయటం లేదని పలుమార్లు ఆర్అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడు కాకమాను మల్లిఖార్జున్ ఫిర్యాదు చేశారు. అధికారులు పట్టించుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనచేస్తామని హెచ్చరించారు. వివిధ సమస్యల పై దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాలలో ఉత్తమమైనది అన్నదానం..



**కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త ) :**

అన్ని దానాలలో కంటే ఉత్తమమైనది అన్నదానం అని కూసుమంచి ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ అన్నారు. సోమవారం శివాలయం రహదారి లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ దుర్గ మాత కరుణాకటాక్షములు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, వెంకటేష్, నరేష్, మహేష్ బాబు, గోపి, నరేష్, విజయ్, పవన్, నరేష్, కే.శివ, గణేష్,అఖిల్, వేణు, టీ . శివ, మధు, శ్రీ రామ్, నాగరాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పాపకొల్లు సీతారామ టన్నెల్‌పై.. మంత్రి తుమ్మల ఫోకస్

**విజయదశమి నాటికి టన్నెల్ పూర్తి చేయాలి**

**టన్నెల్ పూర్తయితేనే గోదావరి జలాలకు దారి**

**డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి రూ 4 వేల కోట్లు**

**నిధులకు సీఎం ఆమోదం తెలిపారని మంత్రి వెల్లడి**

**పాపకొల్లు అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల**

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పర్యటన**

**పాలేరు లింక్ కాలువ పనులు సమాంతరంగా పూర్తి చేయాలి**

**అన్ని నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు మంత్రి ఆదేశాలు**



జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 19: సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలకమైన జూలూరుపాడు మండలం పాపకొల్లు అటవీ ప్రాంతంలో టన్నెల్ నిర్మాణ పనులపై రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే విజయదశమి నాటికి టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. టన్నెల్‌తోపాటు పాలేరు లింక్ కాలువ పనులను కూడా సమాంతరంగా చేపట్టి, రెండు పనులూ నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామ పరిధిలోని భోజ్య తండా అటవీ ప్రాంతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్యాకేజీ8 కింద నిర్మించ తలపెట్టిన జూలూరుపాడు టన్నెల్ ప్రతిపాదిత ప్రాంతాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సీతారామ ప్రాజెక్ట్ ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. టన్నెల్ నిర్మాణం, పాలేరు లింక్ కాలువ పనులు, ప్రాజెక్టు అనుసంధానంపై అధికారులతో సమీక్షించారు.

### పనుల్లో జాప్యం ఉండకూడదు

టన్నెల్ పనులను వేగవంతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. టన్నెల్ పూర్తయ్యే సమయానికి పాలేరు లింక్ కాలువ పనులు కూడా పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గతంలో భారీ మట్టి కట్టల నిర్మాణంపై నిపుణుల కమిటీ సాంకేతిక అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో టన్నెల్ నిర్మాణంపై సమగ్ర సమీక్ష నిర్వహించిన అనంతరం ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు టన్నెల్ నిర్మాణం సురక్షితమైనదిగా, పనులను వేగంగా పూర్తి చేసేందుకు అనుకూలమైనదిగా నిర్ధారించినట్లు తెలిపారు.

### గోదావరి జలాలకు మార్గం

జూలూరుపాడు టన్నెల్ నిర్మాణం పూర్తయితే గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్‌కు తరలించేందుకు మార్గం సుగమమవుతుందని మంత్రి తెలిపారు. దీని ద్వారా పాలేరు నియోజకవర్గంతోపాటు జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ 4 వేల కోట్లు ఆమోదించినట్లు తెలిపారు.

### రైతులు సహకరించాలి

కాలువల నిర్మాణానికి అవసరమైన భూముల విషయంలో రైతులను ఒప్పించి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మంత్రి కోరారు. కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. భూముల సర్వే ఆధారంగా అర్హులైన వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ప్రాజెక్టులు, చెరువులకు నీరు

గోదావరి జలాలను వినియోగించుకుని జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, రిజర్వాయర్లను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సింగభూపాలెం, అన్నదైవం, వెంగళరాయసాగర్, వైరా, లంకాసాగర్ తదితర ప్రాజెక్టులకు నీటిని అందించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మారెళ్లపాడు లిఫ్ట్ ద్వారా పినపాక ప్రాంతంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు.

### నీటిని పొదుపుగా వినియోగించాలి

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి రైతులకు సూచించారు. సాగునీటితోపాటు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా నీరు, విద్యుత్‌ను జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం జూలూరుపాడు-వినోబానగర్ గ్రామాల మధ్య సీతారామ ఎత్తిపోతల పథకం వద్ద రాజీవ్ లింక్ కెనాల్ నీటి ప్రవాహాన్ని మంత్రి పరిశీలించారు. జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చడంతోపాటు కరువు పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు గోదావరి జలాల వినియోగం కీలకమని మంత్రి అన్నారు. జూలూరుపాడు టన్నెల్, అనుసంధాన కాలువల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సుడా ఛైర్మన్ దుర్గాప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన గౌరవ దినోత్సవ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు

**అధికారుల సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలి**

**గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అనంత ప్రకాష్ పాండే**



భద్రాచలం, అక్టోబర్ 19(ప్రభాతవార్త): జనజాతీయ గౌరవ దివస్-2026 వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అనంత ప్రకాష్ పాండే సూచించారు. వేడుకల నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకొని, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

సోమవారం న్యూఢిల్లీ నుంచి డిప్యూటీ సెక్రటరీ గణేష్ నటరాజన్‌తో కలిసి ఆయన వర్చువల్ విధానంలో రాష్ట్రాల వారీగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనజాతీయ గౌరవ దివస్ వేడుకల నిర్వహణ, కార్యక్రమాల అమలు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచనలకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలని వివరించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పాత్రను గుర్తించడం జనజాతీయ గౌరవ దివస్ ప్రధాన ఉద్దేశమని పాండే పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వ విశిష్టతను ప్రజలకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పటిమ, త్యాగాలు, సేవలను నేటి తరానికి పరిచయం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, సిబ్బంది కళ్యాణ్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరలక్ష్మి అలంకారంలో లక్ష్మీ తాయారు అమ్మవారు

**భక్తిపారవశ్యంలో భక్తజనం**

**దసరా సెలవులతో భద్రాద్రికి పోటెత్తిన భక్తులు**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త: దక్షిణ అయోధ్యగా విరా జిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దివ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు లక్ష్మీ తాయారు అమ్మవారు వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. వీరలక్ష్మి అలంకారం లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. శరన్నవ రాత్రుల్లో రోజుకో అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భద్రాద్రికి చేరుకుంటున్నారు. దసరా సెలవుల నేపథ్యంలో రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది. స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# బతుకమ్మ దసరా వేడుకలకు కౌన్సిలర్లు దూరం

**పేలవంగా సాగిన బతుకమ్మ వేడుకలు**

**దసరా ఉత్సవాల సైతం అంతంత మాత్రమే అంటూ గుసగుసలు**

**పాలకవర్గంలో ఆర్థిక కుమ్ములాట....?**

**పండగకు సైతం కౌన్సిలర్లు పస్తులు ఉండాల్సిందేనా..?**

**పండగల పేరిట వసూలు చేస్తున్న త్రిమూర్తులు ఎవరు..?**

**వసులతో బెంబేలెత్తుతున్న వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, మటన్ చికెన్ యజమానులు**

**సడలింపులు ఎవరికీ లేదు...**



ఇల్లందు ,అక్టోబర్ 19 , ప్రభాతవార్త: గతంలో ఎన్నడు లేని విధంగా ఇల్లందులో బతుకమ్మ వేడుకలు అత్యంత పేలవంగా చెప్పగా నిరుత్సాహంగా కొనసాగాయి అంటూ పట్టణంలో కొన్ని మహిళా మణులతో పాటు పలువురు చర్చించుకుంటున్నారు. నిర్వహణ ఏర్పాట్లు పూర్తిస్థాయి పాలకవర్గం అందుబాటులో లేకపోవడం వార్డులో సరైన ఏర్పాట్లు చేయకపోవడం, కొందరు వ్యక్తిగత కారణాలతో పాటు అన్ని రకాల సమస్యలు తో ఈ ఏడాది బతుకమ్మ వేడుకలు నిరుత్సాహంగానే ముగిసాయని అని చర్చించుకుంటున్నారు.

### దసరా జమ్మికైనా కౌన్సిలర్లు హాజరవుతారా..?

పాలకవర్గం మున్సిపల్ అధికారుల పనితీరు పైన అలకబూనిన కౌన్సిలర్లు బతుకమ్మ వేడుకలకు దూరంగా ఉన్నారని రెండు రోజుల క్రితం చెరువు కట్ట వద్ద జరిగిన వేడుకల్లో అంతంత మాత్రమే కనిపించిన దృశ్యం నిదర్శనం. మొక్కుబడిగా కొందరు కౌన్సిలర్లు వేడుకలకు హాజరయ్యారే తప్ప ఎవరు ఇష్టపూర్వకంగా హాజరు కాలేదటానికి అక్కడ జరిగిన వేడుకలు దృశ్యాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ అలక తీర్చాల్సిన పాలకవర్గం అధికారులు కౌన్సిలర్లను సముదాయించడంలో విఫలం చెందారని తెలుస్తుంది. కనీసం దసరా జమ్మి వేడుకలకైనా కౌన్సిలర్లను తీసుకువస్తారా లేదా అసలు కౌన్సిలర్లు వస్తారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. వీరి అలకకు ప్రధాన కారణం ఆర్థిక సంబంధమైనవేనని తెలుస్తుంది. గత రెండు దశాబ్దాలుగా ఇల్లందులో కొనసాగుతున్న ఆనవాయితీని కొనసాగించకపోవడంతో నిరాశ చెందిన కౌన్సిలర్లు వేడుకలకు దూరంగా ఉంటున్నారనేది చర్చనీయాంశంగా మారింది గత పాలకులు దసరా ఉత్సవాల నాడు ఒక్కో కౌన్సిలర్ కి 10 వేల నుండి పాతిక వేల మధ్య పండుగ ఖర్చుల కింద ఇచ్చేవారని నేడు ఆ సాంప్రదాయం కొనసాగపోవడంతో అనధికారికంగా చైర్ పర్సన్ పై తిరుగుబాటు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఇప్పటికి ఎన్నికల్లో లక్షలు ఖర్చు చేసిన తాము వాటికి వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామని కనీసం పండక్కి అయినా కొంత ఖర్చుల నిమిత్తం ఇస్తారేమో అనుకుంటే అవి కూడా ఇచ్చేందుకు సుముఖంగా లేకపోవడంతో పండుకి పస్తులే ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ఒకరికొకరు ఫోన్లలో బాధను వెలిబుచ్చుకుంటున్నారు .

### ఉత్సవాల పేరిట ఉత్సాహంగా వసూలు....

ఇల్లందులో ఏ ఉత్సవాలు జరిగిన త్రిమూర్తులు ఏకమై వ్యాపారస్తులు మొదలుకొని విద్యాసంస్థలు మటన్ చికెన్ దుకాణాలు కూరగాయల వ్యాపారులు ఒక్కటేంటి అన్ని రకాల వ్యాపారస్తులను జలగల పీల్చి పిండి వేస్తున్నారని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. పుట్టినరోజులు మొదలుకొని పర్యటనలు పండగలు పేరిట అన్ని రకాల ఖర్చులను మావద్ద వసూలు చేస్తున్నారని వ్యాపారస్తులు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. అసలు ఈ త్రిమూర్తులు ఎవరు ఎందుకు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు ఎవరి పేరుతో వసూలు చేస్తున్నారు ఎందుకు ఇంత విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు అనేది అర్థం కాని పరిస్థితి. లక్ష రూపాయలు అయితే వసూలు 10 లక్షలు పైన దాటుతుందని దీనికి తోడు మీడియా పేరు చెప్పి సైతం వారికి కొంత డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అందుకే అన్ని రకాల ఖర్చుల పేరిట అన్ని వర్గాల వ్యాపారులు సంస్థల నుంచి భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు పట్టణంలో తీవ్ర చర్చనీ అంశంగా మారింది. ఏది ఏమైనా దశాబ్దాలుగా కొనసాగుతున్న దసరా ఉత్సవాల కల కళా విహీనంగానే కొనసాగుతుందేమోనని స్వయంగా పాలకవర్గ కౌన్సిలర్లతోపాటు పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

# టీజీపీఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం**

**అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్॥), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్షలు**

**పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌కు అనుమతి లేదు**

**ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న ఇన్విజిలేటర్‌ను నియమించాలి**

**పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి**

**టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన టీజీఎస్పిసి చైర్మన్**



**ఖమ్మం అక్టోబర్ 19, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగ నియామకాల కోసం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, అభ్యర్థుల తనిఖీలు, సాంకేతిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక వసతులపై టీజీపీఎస్సీ చైర్మన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, అదనపు డీసీపీ రామానుజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ సుమారు ఏడాదిన్నర విరామం అనంతరం ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఇకపై వరుసగా పలు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్॥), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు .ఎన్నికలను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తామో, ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను కూడా అంతే బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్లదే కీలక బాధ్యత అని, ప్రతి అధికారి తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో చిన్నపాటి లోపం జరిగినా అది మొత్తం యంత్రాంగం వైఫల్యంగా పరిగణించబడుతుందని తెలిపారు. ప్రశ్నపత్రాల భద్రతకు పటిష్టమైన సాంకేతిక చర్యలు: ప్రశ్న పత్రాల లీకేజీకి ఎలాంటి అవకాశం లేకుండా టీజీపీఎస్సీ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని చైర్మన్ తెలిపారు. పరీక్షకు కొద్ది గంటల ముందు మాత్రమే ప్రశ్నపత్రాలను ఖరారు చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అభ్యర్థులు పరీక్ష సమయం లోనే ప్రశ్నపత్రాన్ని మొదటిసారిగా చూసేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కమిషన్‌కు చెందిన వ్యక్తులు సహా మరెవరూ అభ్యర్థి కంటే ముందుగా ప్రశ్నపత్రాన్ని చూసే అవకాశం లేకుండా సాంకేతిక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షల్లో అభ్యర్థులకు ప్రశ్నపత్రం మొత్తం ఒకేసారి కనిపించదని, కొన్ని ప్రశ్నలను మాత్రమే చూసే అవకాశం ఉంటుందని వివరించారు. పరీక్షలోని ప్రశ్నలు బయటకు వెళ్లకుండా సాంకేతిక భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తు, అభ్యర్థుల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. అభ్యర్థులతో పాటు పరీక్షల నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, తనిఖీ కోసం వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకు రాకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే నిర్దేశిత నిబంధనల ప్రకారం సెల్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన వెసులుబాటు ఉంటుందని, ఆ వినియోగం కూడా పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఇతరులతో ఏదైనా సమాచారం పంచుకోవాల్సి వస్తే చీఫ్ సూపరింటెండెంట్ ద్వారానే మాట్లాడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా సెల్‌ఫోన్లు వినియోగించకుండా కఠినంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాలని, ఇన్విజిలేటర్లకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకురావడం లేదా వినియోగించడం చేయకూడదని తెలిపారు. పరీక్షల నిర్వహణకు నిరంతర విద్యుత్ సరఫరా: పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ కోతలు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ముందుగానే గుర్తించి నియమించాలని, పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి: పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఉదయం 930, మధ్యాహ్నం 200 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనపై అభ్యర్థులకు ముందుగానే అవగాహన కల్పించేలా పత్రికలు, ఇతర మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రస్తుతం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నామని, రానున్న నెలల్లో ముఖ గుర్తింపు విధానాన్ని కూడా వినియోగించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు: పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీలకు అవసరమైన సిబ్బందిని నియమించాలని చైర్మన్ సూచించారు. మహిళా అభ్యర్థుల తనిఖీల కోసం మహిళా పోలీసులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రిస్కింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, అనుమతిలేని వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అస్వస్థతకు గురైన అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలోనే ప్రాథమిక చికిత్స పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రాన్ని విడిచి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. పరీక్ష సమయంలో ఏ అభ్యర్థి అయినా అస్వస్థతకు గురైతే పరీక్షా కేంద్రంలోనే ప్రాథమిక చికిత్స అందించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి మానవీయ మినహాయింపులకు అవకాశం ఇవ్వకూడదని, నిబంధనలను అందరికీ సమానంగా అమలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదు: పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ధర్నాలు, ర్యాలీలు, రాజకీయ, ప్రాంతీయ లేదా ఇతర సభలకు అనుమతులు ఇవ్వకూడదని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నియామక పరీక్షల పారదర్శక నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిందని, అభ్యర్థుల్లో టీజీపీఎస్సీపై నమ్మకం పెరిగేలా పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పరీక్షకు 7 కేంద్రాల్లో మొదటి రోజు 1,554 మంది అభ్యర్థులు, రెండో రోజు 1,335 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని గుర్తించి నియమించనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లను గుర్తించాలని, ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని నియమించాలని సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థుల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని, మహిళా అభ్యర్థుల తనిఖీలకు మహిళా పోలీసులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వస్తువులు వెళ్లకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సెల్‌ఫోన్ల వినియోగంపై కఠినమైన నియంత్రణ ఉండాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకుండా కఠినంగా అమలు చేయడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలనే విషయాన్ని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష ప్రారంభ సమయానికి అరగంట ముందుగానే గేట్లు మూసివేయనున్న విషయాన్ని ముందుగానే అభ్యర్థులకు తెలియజేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, అవసరమైన వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ ఏ. శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఇ శ్రీనివాసా చారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచడానికి యాజమాన్యం సహకరించాలి



**హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 19, ప్రభాత వార్త :**

పెరిగిన నిత్యవసరాల వస్తువుల ధరలను దృష్టి లో ఉంచుకొని పార్ బాయి ల్డ్ రైస్ మిల్ డ్రైవర్లకు రైస్ మిల్ యాజమాన్యాలు వేతనాలు పెంచాలని నియోజకవర్గ ఐఎన్టీ యూ సీ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య గౌడ్ అన్నా రు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని మిర్యా లగూడ రోడ్ లో పార్ బా యిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు చలికంటి జానయ్య ఆధ్వ ర్యంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ సమా వేశం నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో మిల్ డ్రైవర్స్ ఎన్నో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటు న్నారని అన్నారు. మిల్లుల యాజమాన్యాలు సాకులు చెప్పకుండా డ్రైవర్స్‌కు ప్రతి రెండు సంవత్సరాల కు ఒకసారి ఒప్పందం ప్రకా రం రెగ్యులర్ గా పెంచాల్సి న వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చే శారు. ఈ సమావేశంలో లో ఐ ఎన్ టి యూ సి పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్, నాయకులు చింతకాయల రాము, మేక పోతుల వీరబాబు గడ్డం నాగరాజు ముత్యాల వీర య్య. శీలం శీను, పగిడి వేంకన్న, మోదాల సీతారా ములు కారింగుల అంజి, గుంజ లక్ష్మి, నారాయణ నాని, శాసనాల శ్రీను, నాగరాజు, కంకణాల రామయ్య. యల్లయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు